


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 71 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం గురువారం 22 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 71 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM THU 22 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఉక్కు, పర్యాటకం, ఏఐ.. ఏపీకి పెట్టుబడుల ప్రవాహం..

### దావోస్ లో చంద్రబాబు విజయయాత్ర!

- దావోస్ లో సీఎం చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్ కీలక భేటీ
- అనకాపల్లి స్టీల్ ప్లాంట్ కు ఫిబ్రవరి 15 తర్వాత శంకుస్థాపన చేయాలని నిర్ణయం
- రాష్ట్రంలో హోటల్, పర్యాటక రంగంలో పెట్టుబడులపై తమారా లీజర్ సంస్థతో చర్చలు
- ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ముందుకు రావాలని కాలిబో సంస్థకు ఆహ్వానం




పెన్ పవర్ డెస్క్:ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులను ఆకర్షించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తలమునకలై ఉన్నారు. దావోస్ పర్యటన మూడో రోజున ఆయన ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామిక దిగ్గజాలతో వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రానికి భారీ పరిశ్రమలను తీసుకురావడమే లక్ష్యంగా జరిపిన ఈ చర్చలు ఫలవంతమయ్యాయి. ముఖ్యంగా ఉక్కు, పర్యాటకం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి కీలక రంగాల్లో పెట్టుబడులకు మార్గం సుగమం అయింది.

**అనకాపల్లి స్టీల్ ప్లాంట్ కు ముహూర్తం ఖరారు**

దావోస్ లోని ఏపీ లాంజ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, సీఈవో ఆదిత్య మిట్టల్ సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ కూడా పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లాలో అర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ సంస్థ నిర్మించ తలపెట్టిన భారీ ఉక్కు కర్మాగారం పురోగతిపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. తొలి దశలోనే దాదాపు రూ. 60 వేల కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నారు. పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి వివిధ దశల్లో ఉన్న అనుమతులు, భూసేకరణ వంటి అంశాలపై లక్ష్మీ మిట్టల్ సమక్షంలోనే సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 15వ తేదీలోగా

- మిగతా2లో

## మున్సి'పోల్స్' బరిలో మరో 3 పార్టీలు..!

### పోటీకి సై అంటున్న టీడీపీ, జనసేన, జాగృతి



- కామన్ సింబల్తో పోటీకి కవిత కసరత్తు
- పోటీకి సిద్ధమంటున్న తెలుగుదేశం పార్టీ
- బరిలోకి దిగనున్న జనసేన
- ఒంటరి పోరుకు గిరిగీసుకున్న బీజేపీ టీడీపీ-జనసేన కలిసి పోటీ చేస్తాయా?
- రాష్ట్రంలో మారనున్న రాజకీయ సమీకరణాలు

హైదరాబాద్:పెన్ పవర్ ఈ సారి మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయి. చాలా కాలంగా పోటీకి దూరంగా ఉన్న ఏపీ పార్టీలు తెలంగాణలోకి దూసుకొస్తున్నాయి. వీటికి కవిత పెట్టబోయే కొత్త పార్టీ తోడవుతోంది. అప్పటి వరకు పార్టీ గుర్తు ఫైనల్ కాకుంటే ఇక్కడ పెద్దగా ప్రచారం లేని పార్టీల కామన్ సింబల్పై తమ అనుకూలురను రంగంలోకి దించేందుకు మాజీ ఎమ్మెల్సీ కవిత సిద్ధమవుతున్నారు. ఈ మేరకు యువకులు, మహిళలకు అవకాశం కల్పిస్తామని, అవసరమైతే తాను కూడా వచ్చి ప్రచారం చేస్తానని ఆమె ప్రకటించారు. ఇదిలా ఉండగా 2018 ఎన్నికల తర్వాత తెలంగాణలో పోటీ చేయని తెలుగుదేశం పార్టీ ఈ సారి

- మిగతా2లో



## ఐరోపా సరైన దిశలో వెళ్లడం లేదు

### దావోస్ వేదికగా డొనాల్డ్ ట్రంప్

- ఐరోపాలో వలసలపై నియంత్రణ లేదన్న ట్రంప్
- తన పాలనలో అమెరికా అభివృద్ధి పథంలో సాగుతుందన్న ట్రంప్
- దేశంలో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసినట్లు వెల్లడి

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు... నో పే!

- స్పీకర్ల మహాసభలో అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు
- 'నో వర్క్.. నో పే' విధానం అమలు చేయాలన్న అయ్యన్న
- సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:వైసీపీ ఎమ్మెల్యేలను పరోక్షంగా ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి హాజరు కాని ఎమ్మెల్యేలకు

- మిగతా2లో

## అమరావతికి చట్టబద్ధత... పార్లమెంట్ లో బిల్లుకు కేంద్రం సన్నాహాలు

- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే అవకాశం
- హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు ముగియడంతో కీలక పరిణామం
- వివిధ మంత్రిత్వ శాఖల అభిప్రాయాలను సేకరిస్తున్న హోంశాఖ
- ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో సవరణకు సన్నాహాలు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించిన బిల్లును రాబోయే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ చర్యతో రాజధానిపై ఉన్న అనిశ్చితికి తెరపడనుంది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగింది. 2024 జూన్ 2తో ఆ గడువు

- మిగతా2లో






## ఏపీకి రావాలంటూ ఫిన్‌టెక్, ఏఐ, గ్రీన్ ఎనర్జీ సంస్థలకు ఆహ్వానం

### దావోస్‌లో వ్యాపార దిగ్గజాలతో లోకేశ్ చర్చలు

- దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో మంత్రి లోకేశ్ బిజీబిజీ
- విశాఖలో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు జెరోధాకు ప్రతిపాదన
- గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాలపై జపాన్ సంస్థ 'జెరా'తో కీలక చర్చలు
- విశాఖలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని స్కేల్ ఏఐకి ఆహ్వానం
- ప్రతిపాదనలను పరిశీలిస్తామని సానుకూలంగా స్పందించిన గ్లోబల్ కంపెనీలు

- మిగతా2లో

## మాపై భారీగా పన్నులేయండి

### 400 మంది సంపన్నుల డిమాండ్



- టైమ్ టు విన్ పేరిట సంతకాలు చేసి బహిరంగ లేఖ విడుదల
- సంపన్నులకు, సామాన్యులకు మధ్య అంతరం పెరుగుతోందని ఆందోళన
- ప్రపంచంలో అసలు సిసలైన ప్రజాస్వామ్య వ్యవస్థలను కోరుకుంటున్నామని వెల్లడి

- మిగతా2లో

## ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీం కోర్టులో నిరాశ



- రెగ్యులర్ బెయిల్ కోసం సుప్రీంను ఆశ్రయించిన కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప
- రెగ్యులర్ బెయిల్ ఇవ్వడానికి నిరాకరించిన సుప్రీంకోర్టు
- ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సూచన

- మిగతా2లో

## రికార్డు స్థాయిలో రూపాయి పతనం

- డాలర్‌తో పోలిస్తే రికార్డు కనిష్ఠానికి పడిపోయిన రూపాయి
- ఒక దశలో 91.74 స్థాయికి చేరిన మారకం విలువ
- బంగారం, వెండి దిగుమతులు పెరగడం ఒక కారణం
- దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడుల తరలింపు ప్రభావం
- అంతర్జాతీయ వాణిజ్య యుద్ధ భయాలు కూడా పతనానికి మరో కారణం

- మిగతా2లో






## ఆరోగ్యం కోసం 'డిజిటల్ ఉపవాసం'

సాంకేతిక విప్లవం మూడు ట్యాబులు ఆరు స్మార్ట్‌ఫోన్లుగా విస్తరిస్తోంది. కంప్యూటర్ యుగంలోంచి డిజిటల్ యుగంలోకి అడుగిడిన నవ్య ఏఐ నరుడి జీవనశైలి సమూలంగా మారిపోయింది. డిజిటల్ వెలుగులు మానవాళి కళ్లకు నీలి తెరలు కప్పేస్తున్నాయి. అంతర్జాలం విశ్వవ్యాప్తం అయ్యింది. భూమి కుగ్రామంగా రూపాంతరం చెందింది. దేశ సరిహద్దులు రేఖామాత్రంగా మిగిలిపోయాయి. స్మార్ట్‌ఫోన్ ఉపకరణం మనవ శరీరంలో మరో అంగమై తిష్ట వేసింది. స్మార్ట్‌ఫోన్ లేకుండా బతుకులు అంధకారమయం అయ్యాయి. సమాచార సేకరణ, కమ్యూనికేషన్, వ్యాపారం, విద్య, వినోదాల కోసం తెరలను ఆశ్రయిస్తున్నాం. స్మార్ట్‌ఫోన్ నీలి తెరలకు బానిసలుగా మారిపోతున్నాం. ప్రపంచ మానవాళి రోజుకు సగటున 6.5 – 7.0 గంటల పాటు స్క్రీన్ టైమ్ గడుపుతున్నారు. ఇండియాలో సహితం సగటున 5.0 – 7.4 గంటల పాటు స్మార్ట్ తెరలకు అతుక్కుపోతున్నారు. స్మార్ట్‌ఫోన్ దూరమైతే ప్రాణం పోయినంత పని అవుతున్నది. స్మార్ట్ తెరలు దూరమైతే ఊపిరి ఆగినంత అనుభవం కలుగుతోంది. మన జీవితాలు సాంకేతిక తెరలకు అంకితమై పోయాయి. స్మార్ట్‌ఫోన్, ఐప్యాడ్, ల్యాప్‌టాప్, కంప్యూటర్, టివీ, టాబ్లెట్ లాంటి స్మార్ట్ ఎలక్ట్రానిక్ ఉపకరణాలు మన ఇండ్లల్లో నిత్యావసరాలు అయ్యాయి. పని పిల్లల నుంచి పండు ముసలి వరకు అందరూ ప్రతి రోజు గంటల పాటు అవసరం ఉన్నా లేకున్నా ఆయా కాంతివంతమైన తెరలకు అతుక్కుపోతున్నారు. రోజులు, వారాలు, మాసాలు, ఏండ్ల పాటు స్క్రీన్ టైమ్ పెరగడంతో మన శరీరాలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. స్క్రీన్ టైమ్ పెరగడం కారణంగా మానసిక ఒత్తిడి పెరగడం, ఏకాగ్రత తగ్గడం, నిద్రలేమి, పనిలో ఉత్పాదకత పడిపోవడం, కంటి జబ్బులు కమ్ముకోవడం, మయోపియా, మెడనొప్పులు, భుజంనొప్పులు, తలనొప్పి, మెదడుపై తీవ్ర ప్రభావాలు చూపడం లాంటి ప్రమాదకర ప్రతికూల లక్షణాలు కనిపిస్తున్నాయి. ఉద్యోగాల్లో భాగంగా రోజుకు 8 – 10 గంటలు నీలి తెరల ముందు స్మార్ట్ వర్క్ చేసే ఉద్యోగుల ఆరోగ్యాలు గాల్లో దీపాలు అవుతున్నాయి. పిల్లలు, విద్యార్థులు, యువత, మహిళలు సహితం అనవసరమైన, ప్రయోజనం లేని సామాజిక మాధ్యమాల్లో తలదూర్చి తమ విలువైన సమయం, ఆరోగ్యాలకు కోల్పోతున్నారు. ఈ ప్రమాదకర సమస్యకు విరుగుడుగా వచ్చిందే "డిజిటల్ ఉపవాసం" లేదా "డిజిటల్ ఫాస్టింగ్" అనబడే సానుకూల ప్రక్రియ అని తెలుసుకోవాలి. ఒక వ్యక్తి నిర్దిష్ట సమయం (గంటలు లేదా రోజుల పాటు) పాటు డిజిటల్ తెరలను దూరంగా ఉండడాన్ని "డిజిటల్ ఉపవాసం" లేదా "డిజిటల్ ఫాస్టింగ్" అని నిర్వచిస్తున్నారు. డిజిటల్ తెరలను విరామం ఇవ్వడం ద్వారా కళ్లకు విశ్రాంతి, మనసుకు ప్రశాంతత, శారీరక ఉపశమనం, సరిగ్గా నిద్రపోవడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. రోజుకు కొన్ని గంటలు లేదా వారంలో ఒకటి లేదా అంత కన్న ఎక్కువ రోజులు స్క్రీన్‌లకు దూరంగా ఉండడం మన దినచర్యలో భాగం కావాలి. 20-20-20 నియమం ప్రకారం, తెరల ముందు 20 నిమిషాల గడిపిన తర్వాత 20 అడుగుల దూరంలో ఉన్న ఏదైనా వస్తువులను కొన్ని సెకన్ల పాటు చూడడం అలవర్చుకోవాలి. తెరల్లో మునిగినపుడు గదిలో సరైన వెలుతురు ఉండే విధంగా చూసుకోవాలి. స్మార్ట్ తెరల్లో మునిగే వారు తరుచుగా నీరు తాగాలి. ఒగ గంట లేదా గంటన్నర తర్వాత ఐదు నిమిషాలు విరామం తీసుకోవడం మరువరాదు. వీటితో పాటు రోజుకు కనీసం 4 – 5 గంటల పాటు తెరలను మూసి వేసి డిజిటల్ ఉపవాస వ్రతం పట్టాలి. స్క్రీన్ టైమ్ తగ్గించడాన్ని 'డిజిటల్ డీటాక్స్'గా అర్థం చేసుకోవాలి. డిజిటల్ ఉపవాసం తీసుకున్న సమయాన్ని కుటుంబ సభ్యులు, స్నేహితులతో సరదాగా గడుపుతూ మానసిక శారీరక ఉపశమనం పొందాలి. కరోనా తర్వాత ఆన్‌లైన్ కోర్సులు లేదా తరగతుల ఉద్యమం రావడంతో పరిస్థితులు మన చేయి దాటాయి. పిల్లలు, యువత చేతుల్లో మనమే స్మార్ట్ ఫోన్లు పెట్టాల్సిన అగత్యం ఏర్పడింది. స్క్రీన్ నుంచి విరామం తీసుకోవడం మన జీవనశైలిలో భాగం చేసుకోవాలి. వారానికి కనీసం ఒక రోజు డిజిటల్ ఉపవాసం ఆచరించాలి. రోజుకు కొన్ని గంటలు 'డిజిటల్ ఫాస్టింగ్'ను ఆశ్రయించాలి. 'డిజిటల్ ఫ్రీ జోన్' సమయంలో పుస్తకాలు చదవడం, ఆత్మీయులతో గడపడం, నోటిఫికేషన్లను ఆఫ్ చేయడం, ఆఫ్‌లైన్ కార్యాలకు పూనుకోవడం లాంటివి ఆచరణలో పెట్టాలి. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండడం మంచిది. రాత్రి సమయంలో తెరలకు లొంగితే నీలి కాంతి తెరల వల్ల మెలటోనిన్ హార్మోన్ల విడుదల తగ్గి నిద్రకు అంతరాయం కలుగుతుంది. డిజిటల్ ఉపవాసాలను ఆచరణలో పెడుతూ మనసు, మెదడులను సాంకేతిక విష వలయం నుంచి విముక్తి చేయాలి. డిజిటల్ స్క్రీన్‌టైమ్‌ను తగ్గిస్తూ, శారీరక మానసిక వికాసానికి పునాదులు వేద్దాం. రోజుకు కొన్ని గంటల పాటు తెరలకు విడాకులు ఇద్దాం. ముఖ్యంగా నేటి పిల్లలు, యువతను డిజిటల్ తెరలకు దూరంగా ఉంచడానికి డిజిటల్ ఉపవాస ప్రక్రియను ఆచరణలోకి తీసుకొని వద్దాం.

# ఐరోపా సరైన దిశలో వెళ్లడం లేదు

ఐరోపా సరైన దిశలో పయనించడం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐరోపాలో వలసలపై సరైన నియంత్రణ లేదని అన్నారు. తన పాలనలో అమెరికా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, దేశంలో ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తెచ్చామని ఆయన వెల్లడించారు.ప్రపంచ ఆర్థిక ఇంజిన్‌గా అమెరికా నిలుస్తోందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. వివిధ దేశాలపై సుంకాల విధించడం ద్వారా తమ వాణిజ్య లోటును గణనీయంగా తగ్గించామని ఆయన తెలిపారు. వెనెజువెలాకు ఇప్పుడు సమర్థవంతమైన కొత్త నాయకత్వం లభించిందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్‌లాండ్‌ను అమెరికా తప్ప మరే ఇతర దేశం కూడా సురక్షితంగా ఉంచలేదని ఆయన స్పష్టం చేశారు. గ్రీన్‌లాండ్ కొనుగోలుపై తక్షణమే చర్చలు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. డెన్మార్క్‌పై ట్రంప్ విమర్శలు గుప్పించారు. డెన్మార్క్ కృతజ్ఞత లేని దేశమని ఆయన అభివర్ణించారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత గ్రీన్‌ల్యాండ్‌ను తిరిగి అప్పగించడం అమెరికా చేసిన పొరపాటని ఆయన అన్నారు. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీ చేతిలో ఓడిపోయిన డెన్మార్క్, గ్రీన్‌లాండ్‌ను కాపాడుకోలేకపోయిందని ఆయన గుర్తు చేశారు. డెన్మార్క్ మరియు గ్రీన్‌లాండ్ ప్రజల పట్ల తమకు ఎంతో గౌరవం ఉందని ఆయన పేర్కొన్నారు.

## ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీం కోర్టులో నిరాశ

ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీంకోర్టులో తీవ్ర నిరాశ ఎదురైంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప తమ డిఫాల్ట్ బెయిల్ ను రెగ్యులర్ బెయిల్ గా మార్చాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.
ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు, నిందితులకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాల్సింది ట్రయల్ కోర్టేనని స్పష్టం చేసిన ధర్మాసనం, నాలుగు వారాల గడువు ఇస్తూ ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సూచించింది. డిఫాల్ట్ బెయిల్ ఇచ్చిన సందర్భంగా విధించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశాలు జారీ చేసింది.

**మద్యం కేసు నేపథ్యం**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా జరిగాయని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా 'జే బ్రాండ్' పేరుతో ప్రజలను నిలువుదోపిడి చేశారని తీవ్ర విమర్శలు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం ఈ వ్యవహారంపై లోతైన విచారణకు ఆదేశించింది.దీంతో అప్పటి మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులపై కేసులు నమోదు కాగా, పలువురిని అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఇప్పటికే కొందరు నిందితులకు బెయిల్ లభించగా, మరికొందరు ఇంకా జైలులోనే ఉన్నారు. ఇంకొందరు నిందితులుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు.

## ఏపీకి రావాలంటూ ఫిన్‌టెక్, ఏఐ, గ్రీన్ ఎనర్జీ సంస్థలకు ఆహ్వానం

ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులను ఆకర్షించడం, రాష్ట్రాన్ని టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధన రంగాల్లో కీలక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, విద్య, ఆర్‌టీజీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో తన పర్యటనను వేగవంతం చేశారు. ప్రపంచ ఆర్థిక వేదిక (ఔజుఖీ) సదస్సులో భాగంగా ఆయన ఫిన్‌టెక్, గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాలకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత సంస్థల అధినేతలతో వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరిస్తూ, స్పష్టమైన ప్రతిపాదనలతో వారిని ఏపీకి ఆహ్వానించారు.

**విశాఖలో టెక్ హబ్.. జెరోధాకు ప్రతిపాదన**

ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ 'జెరోధా' ఫౌండర్ నిఖిల్ కామత్‌తో మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖపట్నాన్ని ఫిన్‌టెక్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా అక్కడ ఒక టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ప్లాట్‌ఫామ్ ఇంజనీరింగ్, బ్యాకెండ్ సిస్టమ్స్, ట్రేడింగ్ అల్గోరిథంలు, డేటా అనలిటిక్స్‌పై ఈ కేంద్రం దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేసేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో భాగస్వామ్యం కావాలని, యువ పారిశ్రామికవేత్తలకు లీడ్ మెంటర్‌గా వ్యవహరించాలని ఆహ్వానించారు. అంతేకాకుండా, పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించేందుకు దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. లోకేశ్ ప్రతిపాదనలపై స్పందించిన నిఖిల్ కామత్, వాటిని తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

**గ్రీన్ ఎనర్జీపై జపాన్ సంస్థ 'జెరా'తో చర్చలు**

పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రసిద్ధి చెందిన జపాన్ సంస్థ 'జెరా' (జీజు=ూ) గ్లోబల్ సీఈవో, ఛైర్మన్ యుకియో కానితో లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలోని మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, సమీప ప్రాంతాల్లో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఇక్కడ తయారైన లో-కార్బన్ అమ్మోనియాను జపాన్, ఇతర ఆసియా దేశాలకు ఎగుమతి చేసే అవకాశాలను ఆయన వివరించారు.
పారిశ్రామిక అవసరాల కోసం రాయలసీమలో సౌర-పవన హైబ్రిడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని, అలాగే రాష్ట్రంలోని థర్మల్ ప్లాంట్లలో ఉద్గారాలను తగ్గించేందుకు ఏపీ జెన్‌కో, ఎన్టీపీసీలతో కలిసి పైలట్ ప్రాజెక్టులు చేపట్టాలని సూచించారు. దీనిపై యుకియో కాని సానుకూలంగా స్పందిస్తూ, భారత్‌లో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వాల్యూ చైన్‌లను అభివృద్ధి చేయడంపై తాము దృష్టి సారించామని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు.

**ఏఐ రంగంలోకి 'స్కేల్ ఏఐ'కి ఆహ్వానం**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అగ్రగామిగా ఉన్న 'స్కేల్ ఏఐ' (ూఛ్మీశ్రీవ ూ×) గ్లోబల్ మేనేజింగ్ డైరెక్టర్ ట్రెవర్ థాంప్సన్‌తోనూ మంత్రి లోకేశ్ చర్చలు జరిపారు. సుమారు 29 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ కలిగిన ఈ సంస్థ అమెరికా రక్షణ శాఖ, మెటా, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి దిగ్గజాలకు సేవలందిస్తోంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో 'స్కేల్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేయాలని లోకేశ్ ఆహ్వానించారు.ఆర్టీఐహెచ్ (రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్) భాగస్వామ్యంతో ఏఐ భద్రత, గవర్నెన్స్‌పై ఒక ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఏఐ అప్లికేషన్ల కోసం తమ ప్లాట్‌ఫామ్‌ను అందించాలని కోరారు. రాష్ట్రంలో ఏఐ అక్షరాస్యతను పెంచే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రభుత్వ విజన్‌ను ప్రశంసించిన ట్రెవర్, పెట్టుబడి ప్రతిపాదనలను తమ బోర్డు దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని చెప్పారు.

## ఉక్కు, పర్యాటకం, ఏఐ.. ఏపీకి పెట్టుబడుల ప్రవాహం..

- మొదటి పేజి తరువాయి

అన్ని అనుమతులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్టీల్ ప్లాంట్ కు శంకు స్థాపన చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ పరంగా ఎలాంటి జాప్యం ఉండదని, అవసరమైతే ఢిల్లీ వెళ్లి కేంద్రం నుంచి అనుమతులు సాధించాలని మంత్రులకు సీఎం సూచించారు. ప్లాంట్ పురోగతిని మంత్రి లోకేశ్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఆదిత్య మిట్టల్ ఈ సందర్భంగా ప్రశంసించారు.

**ఏపీలో పర్యాటకానికి పెద్దపీట**

ప్రముఖ హాస్పిటాలిటీ సంస్థ 'తమారా లీజర్' సీఈవో సృష్టి శిబులాల్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. పర్యాటక రంగ ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పించామని, పెట్టుబడులకు ఏపీ ఇప్పుడు పూర్తిగా సిద్ధంగా ఉందని ("ఏపీ ఈజ్ అన్ లాక్") తెలిపారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోనూ, కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లోనూ అద్భుతమైన టూరిజం కేంద్రాలను అభివృద్ధి చేయవచ్చని సూచించారు. రాష్ట్రంలోని ప్రతీ పర్యాటక ప్రాంతానికి రోడ్లు, విమానాశ్రయాల కనెక్టివిటీ ఉందని, హోటల్ రంగానికి తమ ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని హామీ ఇచ్చారు. పర్యాటకం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడటంతో పాటు, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని సీఎం వివరించారు.

**ఎకో-టూరిజం, హోమ్ స్టే లపై తమారా ఆసక్తి**

ముఖ్యమంత్రి ప్రతిపాదనలపై తమారా లీజర్ సంస్థ సానుకూలంగా స్పందించింది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పర్యావరణ హితమైన 'ఎకో-టూరిజం' పార్కులు ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. విశాఖపట్నం సహా ఇతర ప్రాంతాల్లో 'హోమ్ స్టే' ప్రాజెక్టులు చేపట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. 'కమ్యూనిటీ ఫస్ట్' అనే నినాదంతో గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, వారిని కూడా ఈ ప్రాజెక్టులలో భాగస్వాములను చేస్తామని సీఎంకు వివరించారు. సరైన ప్రతిపాదనలతో వస్తే పూర్తి సహకారం అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో నైపుణ్యాభివృద్ధి**

టెక్నాలజీ రంగంలోనూ ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో కాలిబో ఏఐ అకాడెమీ వ్యవస్థాపకులు రాజ్ వట్టికూటి, సీఈవో స్కాట్ శాండ్స్ఫర్ తో సీఎం చర్చలు జరిపారు. ఇప్పటికే వట్టికూటి ఫౌండేషన్ భాగస్వామ్యంతో అమరావతిలో ఏఐ అకాడెమీ ద్వారా యువతకు శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలకు కూడా విస్తరించి, మరింత మంది యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సీఎం ప్రతిపాదించారు. విశాఖపట్నం మధురవాడలోని ఐటీ సెజ్ లో ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని కాలిబో సంస్థను చంద్రబాబు ఆహ్వానించారు.

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు... నో పే!

- మొదటి పేజి తరువాయి

'నో వర్క్.. నో పే' విధానం అమలు చేయాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీకి రాకుండా జీతాలు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన స్పీకర్ల మహాసభలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల పట్ల శాసన వ్యవస్థకు ఉన్న జవాబుదారీతనం అంశంపై అయ్యన్నపాత్రుడు కీలక ప్రసంగం చేశారు.ఎమ్మెల్యేలు ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులని, అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం వారి ప్రాథమిక బాధ్యత అని స్పీకర్ గుర్తు చేశారు. ప్రజలు నమ్మకంతో ఎన్నుకుని పంపిన ప్రతినిధులు సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదని స్పష్టంగా చెప్పారు. శాసనసభ కార్యకలాపాల్లో పాల్గొన్నప్పుడే ప్రజల సమస్యలు చర్చకు వస్తాయని అన్నారు. ఈ అంశంపై లోక్‌సభ స్పీకర్‌తో పాటు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్లు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అయ్యన్నపాత్రుడు కోరారు. శాసనసభ వ్యవస్థను మరింత బాధ్యతాయుతంగా మార్చాలంటే ఇలాంటి సంస్కరణలు తప్పనిసరిగా అవసరమని అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్యేల హాజరు తప్పనిసరిగా ఉండేలా 'నో వర్క్.. నో పే' విధానం అమలైతే, శాసనసభ పనితీరు మెరుగుపడుతుందని, ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని స్పీకర్ పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనపై దేశవ్యాప్తంగా విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

## మున్సి'పోల్స్' బరిలో మరో 3 పార్టీలు..!

- మొదటి పేజి తరువాయి

పోటీకి రెడీ అవుతోందని తెలుస్తోంది. దీంతో పాటు ఆ పార్టీకి ఏపీలో మిత్రపక్షంగా ఉన్న జనసేన కూడా బరిలోకి దిగేందుకు రెడీ అవుతోంద ని సమాచారం. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ ఎన్ని కల సన్నాహక పనులను ప్రారంభించినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల అవసరాలకు అనుగుణంగా వాటిని పునర్నిర్మించే ప్రణాళికలతో, పార్టీ తెలంగాణలోని వివిధ స్థాయిలలోని తన రాజకీయ కమిటీలను రద్దు చేసింది. పొత్తుపై బీజేపీతో చర్చలు త్వరలోనే జరిగే అవకాశం ఉందని తెలంగాణకు చెందిన నాయకుడొకరు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తమ పార్టీ పొత్తులు లేకుండా మున్సిపల్ ఎన్నికలలో స్వతంత్రంగా పోటీ చేస్తుందని ప్రకటించడంతో అనిశ్చితి కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్లో టీడీపీ, జనసేనతో బీజేపీకి పొత్తు ఉంది. ఇక్కడ వేర్వేరుగా పోటీ చేస్తారా..? లేక టీడీపీ.. జనసేన కలిసి బరిలోకి దిగుతాయా..? అన్నది హాట్ టాపిక్‌గా మారింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, ఆగస్టు 2024లో తెలంగాణ పార్టీ నాయకులతో జరిగిన సమావేశంలో, రాష్ట్రంలో పార్టీని పునరుద్ధరించి బలోపేతం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంస్థాగత పునర్నిర్మాణం, సభ్యత్వ నమోదుపై దృష్టి పెట్టాలని కూడా ఆయన నాయకులను కోరారు. ఈ నేపథ్యంలో, తెలంగాణలో టీడీపీ, జనసేన మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయవచ్చనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఏది ఏమైనా మరో మూడు రాజకీయ పార్టీలు తెలంగాణలోకి ఎంట్రీ ఇస్తుండటంతో ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపబోతోందనేది హాట్ టాపిక్ గా మారింది.

## రికార్డు స్థాయిలో రూపాయి పతనం

అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ చరిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ట్రేడింగ్‌లో రూపాయి భారీగా నష్టపోయి, ఒక దశలో 91.74 వద్ద ఆల్ టైమ్ కనిష్ఠాన్ని నమోదు చేసింది. మార్కెట్‌లో నెలకొన్న పలు ప్రతికూల పరిణామాల మధ్య ఒక్కరోజే 77 పైసల మేర విలువను కోల్పోయింది.నిన్న 90.97 వద్ద ముగిసిన రూపాయి, ఇవాళ ఉదయం 91.05 వద్ద బలహీనంగా ప్రారంభమైంది. ట్రేడింగ్ సాగుతున్న కొద్దీ అమ్మకాల ఒత్తిడి పెరగడంతో రూపాయి విలువ అంతకంతకూ దిగజారింది. బంగారం, వెండి దిగుమతులు పెరగడం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఖీ××లు) దేశీయ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను భారీగా ఉపసంహరించుకోవడం పతనానికి ప్రధాన కారణంగా నిలిచింది.మరోవైపు అమెరికా, యూరప్ మధ్య వాణిజ్య యుద్ధ భయాలు, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందన్న వార్తలు వంటి అంతర్జాతీయ అంశాలు కూడా రూపాయిపై తీవ్ర ఒత్తిడిని పెంచాయి. వీటికి తోడు దేశీయ స్టాక్‌మార్కెట్లు నష్టాల్లో కొనసాగడం రూపాయి విలువను మరింత బలహీనపరిచిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

## అమరావతికి చట్టబద్ధత... పార్లమెంట్‌లో బిల్లుకు కేంద్రం సన్నాహాలు

- మొదటి పేజి తరువాయి

ముగియడంతో, ఏపీకి స్వతంత్ర రాజధానిని అధికారికంగా ప్రకటించాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, అమరావతిని రాజధానిగా ఖరారు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల కేంద్రానికి ఒక నివేదిక పంపింది. రాజధాని ఎంపిక ప్రక్రియ, చేపట్టిన నిర్మాణాల వివరాలతో కూడిన నోట్‌ను సమర్పించింది.ఈ నివేదికను పరిశీలించిన కేంద్ర హోంశాఖ, దీనిపై తదుపరి చర్యలు ప్రారంభించింది. రాజధాని ఎప్పటి నుంచి అమల్లోకి రావాలో స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా, 2024 జూన్ 2 నుంచే వర్తింపజేయాలని రాష్ట్రం విజ్ఞప్తి చేసింది. ఈ ప్రతిపాదనపై పట్టణాభివృద్ధి, న్యాయ, వ్యవసాయ శాఖలతో పాటు నీతి ఆయోగ్ అభిప్రాయాలను కూడా కేంద్ర హోంశాఖ సేకరిస్తోంది.అన్ని శాఖల నుంచి అభిప్రాయాలు అందిన తర్వాత ఈ ప్రతిపాదనను కేంద్ర క్యాబినెట్ ఆమోదానికి పంపనున్నారు. క్యాబినెట్ ఆమోదం లభించగానే, పార్లమెంట్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో సవరణ కోసం బిల్లును ప్రవేశపెడతారు. ఈ చట్టసవరణతో అమరావతికి రాజధానిగా శాశ్వత భద్రత, చట్టపరమైన గుర్తింపు లభిస్తుంది. తద్వారా భూములిచ్చిన రైతులకు, పెట్టుబడిదారులకు భరోసా కలుగుతుందని, రాజధాని నిర్మాణ పనులు వేగవంతమవుతాయని అధికారులు భావిస్తున్నారు.

## మాపై భారీగా పన్నులేయండి

భవిష్యత్ ప్రణాళికలు వేసుకుంటూ, కొత్త అవకాశాలను వెతుక్కుంటూ ప్రతిఏటా దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు (డబ్ల్యూఈఎఫ్) వ్యాపారవేత్తలు వస్తుంటారు. ఈ నేపథ్యంలో 400 మంది సంపన్నులు వినూత్న డిమాండ్ చేశారు. తమపై భారీగా పన్నులు విధించాలని ఇచ్చిన పిలుపు ఆశ్చర్యపరుస్తోంది 24 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తోన్న ఈ బృందం.. "ఎఅవ్ శీ ఔఆఅ" పేరిట సంతకాలు చేసిన బహిరంగ లేఖను విడుదల చేశారు. సూపర్ రిచ్ వ్యక్తులకు, మిగతా మానవాళికి మధ్య అంతరం నానాటికీ పెరుగుతోందని హెచ్చరించారు. దానిని రూపుమాపాలంటే ధనవంతులపై అత్యధిక పన్నులు విధించాలన్నారు. ప్రజా జీవితం, రాజకీయ వ్యవస్థలను సంపన్నులు ప్రభావితం చేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ భారీ సంపద ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరుస్తోందని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోందన్నారు. "భారీ సంపద కలిగిన కొందరు మన ప్రజాస్వామ్యాలను కొనుగోలు చేశారు. ప్రభుత్వాలను స్వాధీనం చేసుకున్నారు. మీడియా స్వేచ్ఛను హరించారు. ఆవిష్కరణలపై పట్టు బిగించారు" అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. "అసలుసిసలైన ప్రజాస్వామ్య వ్యవస్థలను తిరిగి కోరుకుంటున్నాం. ఆ దిశగా ప్రగతిశీల సంపద పన్నులు విధించాలి. ఈ పన్నులతో కుబేరుల జీవన ప్రమాణాలు ఏమాత్రం పడిపోవు. పైగా ఆరోగ్యం, విద్య వంటి ప్రజాసేవలకు మరిన్ని నిధులు అందుతాయి" అని ఆ లేఖలో పేర్కొన్నారు. భారతదేశంలో సూపర్ రిచ్ వ్యక్తులపై పన్నులు పెంచాలనే ప్రతిపాదనలు, చర్చలు ఉన్నాయి. మన దేశంలో ప్రజల మధ్య అత్యధిక స్థాయిలో ఆదాయ అసమానతలు ఉన్నాయని ఫ్రాన్స్ ఆర్థికవేత్త, 'క్యాపిటల్ ఇన్ 21వ సెంచరీ' పుస్తక రచయిత థామస్ పికెట్టీ గతంలో వ్యాఖ్యానించారు. దీనిని నివారించాలంటే దేశంలో ఉన్న సూపర్ రిచ్ వ్యక్తులపై అధికంగా పన్నులు (ఝ×) విధించాలని సూచించారు.

# వాదాల కుంటలో పర్యటించిన మాజీ మంత్రి వనిత.



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 21.** మాజీ మంత్రి గోపాలపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తానేటి వనిత బుధవారం మండలంలో పర్యటించారు. ముందుగా వాదాలకుంట గ్రామంలో జరిగిన ఒక శుభకార్యం లో ఆమె నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎంపీటీసీ సుబ్రహ్మణ్యంను పరామర్శించి ఓదార్చారు. సుబ్రహ్మణ్యం మాతృమూర్తి మంగయమ్మ ఇటీవల మృతిచెందారు. నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెలగా శ్రీరామమూర్తి, గ్రామ సర్పంచ్ జొన్నకూటి మన్నెమ్మ, పార్టీ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు వల్లభనేని సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలి వేణు, నాయకులు ఉండవల్లి సోమశేఖరం, సాధనాల ఆనందరావు, జేష్ట తారక రామారావు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉప్పలపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## నిర్వాసితులకు ఉపాది లేనిచోట పునరావాసం ఎందుకు



**-ధర్మాతాళ్ళగూడెం నిర్వాసిత గ్రామస్తులు ఆవేదన**
**-నిర్వాసితులు అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి**

**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి.21**నిర్వాసితులకు ఉపాధి లేనిచోట పునరావాసం ఎందుకు అంటూ ధర్మాతాళ్ళగూడెం నిర్వాసిత గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.మా ఇష్టంలేకుండా ఉపాధి లేని గంగవరం ప్రాంతానికి బలవంతంగా తరలించేందుకు అధికారులు వత్తిడి చేస్తున్నారని,అంగీకరించకపోతే మా గ్రామాన్ని పెండింగ్,లిస్టులో పెడతామని,అంటున్నారని,మండలం లోని ధర్మాతాళ్ళగూడెం గ్రామానికిచెందిన నిర్వాసితులు గ్రామస్తులు అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వంకోల్పోతున్న నిర్వాసితులైనతమకు,చింతూరు ఐ.టి.డి.ఏ.ప్రాజెక్టు అధి కారి అపూర్వ భరత్,ఉన్న సమయంలోనే యటపాక మం డలంలోనే పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారని,ఆ హామీలమేరకే గ్రామసభలో ఇదే తీర్మానం చేసి అధికారుల కు సమర్పించామని,గ్రామస్తులు అధికారులకు గుర్తుచేశా రు.ఇప్పుడు ఆ హామీలన్నింటినీ పక్కనపెట్టి,తమను గంగ వరం ప్రాంతానికి వెళ్లాలంటూ అధికారులు ఒత్తిడి తెస్తు న్నారని,గ్రామస్తులుఆరోపించారు.అక్కడ మా జీవనాధా రంలేదు.వ్యవసాయం లేదు.ఉపాధి అవకాశాలు లేవు,మా పిల్లల చదువులకు సరైన సదుపాయాలు లేవు.ఇలాంటి చోటికి మమ్మల్ని పంపడం న్యాయమా?అంటూ గ్రామస్తు లు ప్రశ్నించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మీడియా సాక్షిగా వీడియో రికార్డింగ్,ద్వారా తమ గోడును వెల్లడిం చారు.అవకాశం ఇచ్చిన చోట కు వెళ్లకపోతే మీ గ్రామం పెండింగ్,లో పడుతుందని,తర్వాత ఇబ్బందులకు గురి అవుతారని,చెప్పడం తగునా అంటూ ప్రశ్నించారు.మా గ్రామాన్ని పెండింగ్ లిస్టు పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశా రు.ఆర్.అండ్.ఆర్.పి.డి.ఫ్.లు కూడా మా చిన్న గ్రామంలో ఆగిపోయని,వారికి తొందరగా ఇప్పించాలని,నిర్వాసితు లు ప్రభుత్వాన్నికోరారు.ఈ సంఘటనను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం కోసం ప్రయత్నిస్తామని, అక్కడ కూడా న్యాయం జరగకపోతే న్యాయపోరాటానికి దిగుతా మని,గ్రామస్తులు ముక్తకంఠంతో తెలిపారు.మాకు ఇష్టం లేని చోట బలవంతపు పునరావాసం మాకు ఆమోదయో గ్యం కాదు.మా హక్కులకోసం చివరివరకు పోరాడుతాం అంటూ నిర్వాసితులు గ్రామస్తులు మీడియాకు తెలిపారు.

# గోవింద గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో 25న రథసప్తమి ఉత్సవాలు

**భక్తిశ్రద్ధలతో తిరుమాడ వీధి ఉత్సవం ఉదయం 9 గంటలకు రథ విహారం**

**గంగవరం/రంపచోడవరం, పెన్ పవర్,జనవరి21:**రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 25వ తేదీన గోవింద గిరి, రంపచోడవరం లోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక ఉత్సవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా స్వామివారికి తిరుమాడ వీధి ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.

ఉదయం 9.00 గంటల నుంచి శాస్త్రోక్త విధానంలో స్వామివారి రథ విహారం భక్తుల సమక్షంలో జరుగనుంది. స్వామివారు తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు.

రథసప్తమి హిందూ ధర్మంలో అత్యంత పుణ్యప్రదమైన పర్వదినమని, సూర్యదేవుడు రథారూఢుడై ఉత్తరాయణ గమనంలో ప్రవేశించే శుభసందర్భంగా ఈ పర్వదినాన్ని ఆచరిస్తారని ఆలయ అర్చకులు దీవి పార్థ స్వామి, గోవర్ధన మణికంఠ స్వామి తెలిపారు. ఈ రోజున స్వామివారిని రథస్థంగా దర్శించుకోవడం ద్వారా సకల పాప విమోచనం కలిగి ఆయురారోగ్య ఐశ్వర్యాలు ప్రసాదిస్తాయని శాస్త్రోక్త విశ్వాసం ఉందని వారు వివరించారు.ఈ సందర్భంగా

"రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే"

అనే శాస్త్ర వాక్యాన్ని ఉదహరిస్తూ, రథంపై విహరించే కేశవుని దర్శించుకున్నవారికి పునర్జన్మ ఉండదని శాస్త్రాలు పేర్కొంటున్నాయని తెలిపారు.ఈ వివరాలను ఆలయ అధికారులు రూప్ సాయి మీడియాకు తెలియజేశారు. పవిత్ర రథసప్తమి ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి అనుగ్రహాన్ని పొందాలని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు.




## వీరంపాలెం శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం లో 23న శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఏర్పాట్లు పూర్తి.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 21.**తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం లో ఈనెల 23వ తేదీ శుక్రవారం వసంత పంచమి వేడుకలు నిర్వహించడానికి విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ పీఠం ప్రాంగణంలో కొలువైయున్న శ్రీ మేధా సరస్వతి అమ్మవారు రాష్ట్రవ్యాప్తంగా విశేష ఖ్యాతిని గడించిన విషయం భక్తులకు తెలుసు. సరస్వతీ అమ్మవారి జన్మదినం చెప్పబడే వసంత పంచమి పర్వదినాన అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తే చిన్నారులకు విశేష ప్రజ్ఞాపాటవాలు లభిస్తాయని భక్తుల నమ్మకం. ఉత్తరాయన పుణ్యకాలంలో వచ్చే వసంత పంచమి పర్వదినం అంటే భక్తులు విశేషమైన దివ్యజ్ఞానయోగ దినంగా భావిస్తూ ఉంటారు. తమ చిన్నారులచే అమ్మవారి సన్నిధిలో అక్షరాభ్యాస కార్యక్రమాలు సరస్వతీమాతకు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహింపజేసి తమ పిల్లలకి విశేష జ్ఞాన మరియు మేధ సమపార్జన కలగాలని కోరుకుంటూ ఉంటారు. అమ్మవారి అనుగ్రహంతో ఈ పీఠంలో అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించుకున్న వారు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వివిధ స్థానాల్లో ఉన్నతమైన ప్రతిభాపాటవాలు గణించడం విశేషంగా భక్తులు చెప్పుకుంటూ ఉంటారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం పెరుగుతూ వస్తున్న భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకొని శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం ప్రాంగణంలో కొలువై ఉన్న మేధా సరస్వతి అమ్మవారి ప్రాంగణంలో భక్తులు అక్షరాభ్యాస సరస్వతీ పూజా కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు విశేష ఏర్పాటు చేస్తున్నట్లు పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి తెలిపారు. ఏకకాలంలో 200 మంది కూర్చుని విధంగా ఏర్పాట్లను విస్తృతపరిచామని విచ్చేసిన భక్తులు ఎక్కువ సమయం నిరీక్షించకుండా సాధ్యమైనంత త్వరగా కార్యక్రమాన్ని నిర్వహించి పంపేందుకు ఏర్పాటు చేస్తున్నామని, ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణతో పాటు అన్న సమారాధన కూడా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమాల్లో పీఠానికి చెందిన సేవా కార్యకర్తలు 200 మంది సేవలందిస్తారని చెప్పారు. ఉదయం 6 గంటల నుంచి అక్షరాభ్యాస కార్యక్రమాలు ప్రారంభమవుతాయని భక్తుల తాకిడి ఉన్నంతవరకు నిరంతరాయంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. దీని కోసం పీఠప్రాంగణాన్ని విశేషంగా అలంకరిస్తున్నారు.

# కొత్తపల్లి గ్రామంలో పోలీసుల అవగాహనా సదస్సు






- **సైబర్ నేరాలు, మహిళల భద్రతపై ప్రజలకు అవగాహన**
- **దుప్పట్లు, దుస్తుల పంపిణీ చేసిన ఏ.ఎస్.పి బొడ్డు హేమంత్ ఐపీఎస్**

**చింతూరు, పెన్ పవర్ జనవరి 21:**కొత్తపల్లి గ్రామంలో పోలీస్ లు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతూరు సబ్ డివిజన్ ఏ.ఎస్.పి బొడ్డు హేమంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. గోపాలకృష్ణ, మోతుగూడెం ఎస్ఐ అబ్దుల్ నాసిర్ హుస్సియన్ పాల్గొన్నారు. సదస్సులో ఏ.ఎస్.పి బొడ్డు హేమంత్ మాట్లాడుతూ, పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మహిళలపై నేరాల నివారణ, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, రహదారి ప్రమాదాల నివారణ వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. నేరాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

అనంతరం గ్రామంలోని నిరుపేదలకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేసి పోలీసుల మానవీయతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహ ముక్త్ భారత్‌పై అవగాహన కార్యక్రమం



**గంగవరం, పెన్ పవర్ ,జనవరి 21 :**గంగవరం ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని మంగళవారం గంగవరం మండలంలోని గంగవరం సెక్టార్‌కు చెందిన ఆముదాలబంద అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కే కుమారి మాట్లాడుతూ బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహం చేసుకున్నవారితో పాటు దానికి ప్రోత్సహించిన లేదా సహకరించిన వారిపై బాల్య వివాహ నిషేధ చట్టం2006 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ చట్టం ప్రకారం నేరం రుజువైతే రెండేళ్ల వరకు జైలు శిక్షతో పాటు లక్ష రూపాయలకుపైగా జరిమానా విధించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా బాల్య వివాహాల సందర్భంలో పోక్సో చట్టం2012 కూడా వర్తిస్తుందని, చిన్నారుల భద్రత, హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య సమస్యలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది మణి, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొని బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలని ప్రతిజ్ఞ చేశారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
'ఐదు రోజులకు'
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

# కోరుకొండ తలుపులమ్మ తల్లి జాతర మహోత్సవము..

**అన్నసమారాధన కార్యక్రమానికి లక్ష 25 వేలు రూపాయలు విరాళం కంబాల శ్రీనివాస్..**



**కోరుకొండ, పెన్ పవర్,జనవరి 21:** కోరుకొండ గ్రామం నుంచి శ్రీరంగపట్నం వెళ్లే రహదారిలోని దేవుని కొన్నేరు వద్ద బుధవారం జరిగిన శ్రీ తలుపులమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత ఆయనకు కమిటీ సభ్యులు తీన్మార్ డప్పులతో, మహిళలు హారతులు పట్టి, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అలయంలో అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు భక్తులకు వడ్డించి, స్వీకరించారు. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి లక్ష 25 వేలు రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలందరికీ బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమం ద్వారా వరలక్ష్మి రూపు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే కోరుకొండ గ్రామంలో ప్రతి ఆడపడుచుకు పట్టుచీరను అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.బి

# కురుమ గొంది లో తాటాకిల్లు దగ్ధం

**గంగవరం, పెన్ పవర్ ,జనవరి 21:**మండలంలోని కొరముగొందిలో బుధవారం సాయంత్రం సంభవించిన అగ్ని ప్రమాదంలో కుంజుం బురమ్మ కు చెందిన తాటాకిల్లు అగ్నికి ఆహుతి అయింది. అగ్ని ప్రమాదంలో బూరమ్మ చెందిన సర్వం అగ్నికి ఆహుతి అయినది. సంఘటన జరిగిన విషయం తెలుసుకున్న తాసిల్దార్ శ్రీనివాస్ రావు వీఆర్వో వెంకన్న దొర సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుల నుండి వివరాలు సేకరించారు. ప్రభుత్వం నుండి బాధితులకు అందాల్సిన సహాయ సహకారాలను అదే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఈనెల 28 న పిడిఎస్ బియ్యం బహిరంగ వేలం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 21:**తూర్పుగోదావరి జిల్లా పరిధిలో నిత్యావసర వస్తువుల చట్టం1955 కింద 6-ఎ కేసులలో స్వాధీనపరచుకున్న 3335.8286 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యంను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు జిల్లా కలెక్టర్ (పౌర సరఫరాలు) వై. మేఘా స్వరూప్ తెలిపారు. ఈ వేలం జనవరి 28న మధ్యాహ్నం 3 గంటలకు తూర్పుగోదా వరి జిల్లా కలెక్టర్ (పౌర సరఫరాలు) కార్యాలయం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించనున్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు జనవరి 27న జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఉంచిన శాంపిల్ పిడిఎస్ బియ్యాన్ని పరిశీలించు కోవాలన్నారు. వేలంలో పాల్గొనే వారు రూ.50,000/- ధరావత్తు సొమ్ముతో పాటు జి ఎస్ టి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ప్రతిని సమర్పించాల్సి ఉంటుందన్నారు. 6-ఎ కేసులు పెండింగ్‌లో ఉన్నవారు ఈ వేలానికి అనర్హులని ఆయన స్పష్టం చేశారు.

# పోలవరం జిల్లాలో తొలి గణతంత్ర దినోత్సవానికి సన్నాహాలు పూర్తి

★ జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ రాజ్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జనవరి 21 :**నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరం లో ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బచ్చు స్మరణ్ రాజ్ తెలిపారు.సోమవారం గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ సోమవారం స్థానిక జూనియర్ కాలేజీ ప్రాంగణంలో పోలవరం జిల్లా తొలి గణతంత్ర దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.గణతంత్ర దినోత్సవ సందర్భంగా వివిధ శాఖల శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రజాప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, అవార్డు గ్రహీతల కోసం వేర్వేరుగా గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రత్యేక మెడికల్ క్యాంపును కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.వివిధ పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, పోలీస్ కవాతు నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పోలవరం జిల్లాలో నిర్వహించనున్న తొలి గణతంత్ర దినోత్సవానికి జిల్లా ప్రజలందరూ హాజరై వేడుకలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్, ఆర్మడ్ రిజర్వ్ డీఎస్పీ సీతారాం, తహసిల్దార్ పి. బాలాజీ, ఏవో వై. రాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. వెంకటరమణ, డీఈలు చైతన్య, మల్లికార్జునరావు, డిప్యూటీ సర్వే ఇన్స్పెక్టర్ మిరియాల లక్ష్మణ్, ఎంఈఓ శ్రీనివాసరావు, సీఐ స్వామి నాయుడు, ఈఈ శ్రీనివాసరావు, లైన్ ఇన్స్పెక్టర్ కె. బాపిరాజు దొర, మండల సర్వేయర్ ఎం. లక్ష్మణ్, ఫిజికల్ డైరెక్టర్ కె. పోతురాజు, తిరుపతి రావు ,పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

# మోహనపురంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

★ 149 మందికి వైద్య పరీక్షలు

★ ఏప్రిల్ 20న మెగా వైద్య శిబిరం ప్రకటన



**గంగవరం, పెన్ పవర్, జనవరి 21 :**పోలవరం జిల్లా, గంగవరం మండలం, మోహనపురం గ్రామంలో వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని పాఠశాల హెడ్మాస్టర్ ఆర్ వి సత్యనారాయణ, వార్డెన్ వీరప్ప రెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఏటీడబ్ల్యువో కె. క్రిష్ణ మోహన్ హాజరై శిబిరాన్ని పరిశీలించారు.వైద్య శిబిరంలో డాక్టర్ డి. శ్రీనివాస్ 149 మందికి వైద్య పరీక్షలు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వచ్చే ఏప్రిల్ 20న మోహనాపురంలో విశాఖపట్నానికి చెందిన సుమారు 100 మంది డాక్టర్లతో, దాదాపు 3000 మంది రోగులకు సేవలందించే మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలవరం జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ పదవికి రాజీనామా



**ఏలూరు జనవరి 22 పెన్ పవర్ :** ఏలూరు నగరపాలక సంస్థ 30 డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికై డిప్యూటీ మేయర్ గా నియమితులైన పప్పు ఉమామహేశ్వరరావు తన పదవికి రాజీనామా చేశారు. తన వ్యక్తిగత కారణాలచే డిప్యూటీ మేయర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ కు సోమవారం తన రాజీనామా లేఖను అందజేశారు. రాజీనామా ఆమోదిస్తూ తదుపరి ప్రక్రియ పూర్తి చేయాలని మేయర్ నూర్జహాన్ కమిషనర్ ఏ భానుప్రతాప్ కు లేఖను పంపారు.

## కడియం మండలంలో మృతి చెందిన నాయకుల కుటుంబాలకుచెల్లుబోయిన పరామర్శ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 21**

కడియం మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల కాలంలో మరణించిన పార్టీ నాయకుల కుటుంబాలను బుధవారం మాజీ మంత్రి వర్యులు వై.సి.పి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబులు.పరామర్శించారు.

కడియం, కడియపులంక గ్రామాల్లో ఇటీవల మరణించిన లావేటి వైకుంఠం,అడబాల అచ్చియమ్మ,బొమ్మిరెడ్డి గంగారత్నం (తల్లమ్మ),చిలుకూరి బాపాయమ్మ,బోర్సు అప్పారావు,బోర్సు వెంకట లక్ష్మి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో కడియం మండల, నాయకులు ఈలి గోపాలం,మార్గాని బలరామ్,సర్కార్ బాషా,చెల్లుబోయిన దుర్గ ప్రసాద్,చిలుకూరి రామకృష్ణ,గుత్తుల రమేష్, లావేటి రాధాకృష్ణ, గుత్తుల అబ్బులు,వనుశీ పుత్రయ్య, ఆర్ ఎస్ ఎన్ మూర్తి,బండారుశ్రీనివాస్,పూడి వీర బ్రహ్మం, సాక సతీష్, పాల్గొన్నారు

# 15వ ఆర్ధిక సంఘం నిధులు..మార్గదర్శకాలు

✷ పక్కదారి పట్టకుండా ప్రభుత్వం చర్యలు



**ఏలూరు జనవరి 21 పెన్పవర్ :** గ్రామ పంచాయితీలకు విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధుల ఖర్చుపై పంచాయితీ రాజ్శాఖ కమీషనర్ మార్గదర్శకాలను జారీ చేశారు.మరో మూడు నెలల్లో సర్పంచ్ల పదవీకాలం ముగియనుంది.ఈ నేపథ్యంలో ఇటీవల విడుదలైన దారి మళ్లించేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది.దీని కట్టడి కోసం నిభంధనలు విడుదల చేసింది.

జనవరిలో ప్రత్యేక గ్రామ సభలు :

గ్రామాల్లో పారిశుధ్య పనులపై ఏటా జనవరి 2న గ్రామ సభలు నిర్వహిస్తారు. గ్రామాల్లో శాస్త్రీయ విధానంలో ఘన వ్యర్థాల నిర్వహణ విధానాలు అమలు చేయడం ద్వారా పారిశుధ్యాన్ని మెరుగు పరచేందుకు డిసెంబర్ 26 నుంచి ప్రత్యేక కార్యక్రమం చేపట్టి ఇది జనవరి 4వ తేదీ వరకు కొనసాగింది.5న నిర్వహించిన గ్రామాల్లో గ్రామ చెత్తరహిత గ్రామాలుగా ప్రకటించాలని భావించారు.

ఇవీ కార్యక్రమాలు :

జనవరి 4 వరకు రోజూ గ్రామాల్లో రహదారులు,ఇతర పరిసరాల్లో పేరుకుపోతున్న చెత్త కుప్పలను తొలగించాలి.చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల్లో తడి,పొడి,చెత్తను వేర్వేరుగా వేయాలి.ఎక్కడైనా ఈ కేంద్రాలు లేకుంటే జనవరి 4లోపుకచ్చితంగా ప్రారంభించాలి.చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను,పంచాయితీ -రైతుల భాగస్వామ్యంతో అభివృద్ధి చేయాలి.ఎల్లప్పుడూ చెత్తనిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి రెడ్ స్పాట్లుగా గుర్తించాలి.

నిధుల ఖర్చు ఇలా :

రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్న పనులకు మాత్రమే ఇటీవల విడుదలైన ఖర్చు చేయాలి.గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తకుప్పలు తొలగించేందుకు.డిసెంబర్ నెల వరకు గ్రీన్ అంబాసిడర్ లకు ఉన్న వేతన బకాయిలు చెల్లించాలని,విద్యుత్ బకాయిలు,వీధిదీపాల బిల్లుల చెల్లింపుకోసం వాడోచ్చు.పంచాయితీలో తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ ఖర్చులు చెల్లింపు.మండల పరిషత్ పరిధిలోని లింక్ రహదారులు,చేతిపంపుల నిర్వహణ,మండల పరిషత్ పరిధిలోని లింక్ రహదారులు,చేతిపంపుల నిర్వహణ,సిపిడబ్ల్యూ తాగునీటి పథకాలు,విద్యుత్ బిల్లుల చెల్లింపు,లింక్ రహదారుల అభివృద్ధికి నిధులు వెచ్చించవచ్చు.

ఉన్నతాదికారుల పర్యవేక్షణ :

ఇటీవల విడుదల చేసిన15వ ఆర్థిక సంఘం నిధుల ఖర్చుపై మండల స్థాయిలో ఎంపిడివోలు పంచాయితీ బిల్లులను నిరంతరం పర్యవేక్షించాలి.రోజువారి పంచాయితీల వారీగా చేపట్టిన పనులు ఆన్లైన్లో పొందుపరచిన బిల్లులను పర్యవేక్షించాలి.నిభంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు గుర్తిస్తే తక్షణం నిలుపుదల చేయాలి.గతంలో ఖర్చు చేసిన ఏ పనికి బిల్లులు పెట్టేందుకు అనుమతులు లేవు.

# పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి



✷ కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 21:**నగర ప్రజలకు అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని కమిషనర్ రాహుల్ మీనా ఆదేశించారు. బుధవారం బొమ్మూరు పరిసర ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ప్రధాన రహదారితో పాటు పలు వీధులలో శానిటేషన్, డ్రైనేజీ నిర్వహణ విధానాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రోడ్లపైన వ్యర్థాలు ఉండటానికి వీల్లేదని, చెత్తా చెదారంతో పాటు కాలువల్లో పూడికను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. మురుగునీరు నిల్వ ఉన్న చోట్ల దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. ఇంటింటికి చెత్త సేకరణ నూరుశాతం జరగాలన్నారు. రాత్రి సమయాలలో ప్రమాదాల నుంచి రక్షణ కోసం పారిశుధ్య కార్మికులు రేడియం స్టిక్కర్స్ ఉన్న అప్రాన్ లు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. పారిశుధ్య కార్మికులకు కావలసిన పనిముట్లు అందజేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు

# తనపై జరిగే దుష్ప్రచారంపై తన అభిమానులు స్పందించవద్దు

★ బిజెపి పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా

★ సైనికుడిలా పని చేస్తా

★ హిందూ ధర్మ పరిరక్షణతో పాటు

★ సామాజిక సేవలు అందిస్తున్నా

★ మీడియా సమావేశంలో విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 21:**బిజెపి పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా క్రమశిక్షణ కలిగిన సైనికుడిలా పార్టీ అధిష్టానం నిర్ణయాలు మేరకు కష్టపడి పని చేస్తానని విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు స్పష్టం చేశారు. అదే విధంగా హిందూ ధర్మ పరిరక్షణతో పాటు, మత సామరస్యాన్ని కాపాడుతూ అన్ని వర్గాల వారికి సామాజిక సేవలు అందిస్తానని తెలిపారు. స్థానిక మంజీరా హోటల్ లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తాను గోకవరం కేంద్రంగా రంపచోడవరం ,జగ్గంపేట ,రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో హిందూ ఆలయాల, ధార్మిక సంస్థల అభివృద్ధికి ఆర్థికంగా చేయూతను అందిస్తున్నానని తెలిపారు. హిందూ ఆధ్యాత్మిక సేవలతో పాటు క్రైస్తవ, ముస్లింలకు సేవలందిస్తున్నానన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఈ మూడు నియోజకవర్గాల్లో మహిళలకు రెండు కిలోల బంగారంతో వరలక్ష్మీ రూపులు అందజేశానని, గోకవరం దుర్గా ఆలయానికి కిరీటం చేయించానని, కోరుకొండ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి వేలదాయిధం కోసం బంగారం కొనుగోలు చేశానని, దళిత , గిరిజన , మైనారిటీ, పేదలు, బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా బియ్యం బస్తాలు ఉచితంగా పంపిణీ వంటి సుమారు 18 రకాల సేవలు అందిస్తున్నానన్నారు. శిథిలాలయాలు, హిందూ దేవాలయాల్లో అభివృద్ధి పనులు నిమిత్తం లక్షలాది రూపాయలు విరాళలు అందజేస్తున్ననన్నారు.అన్ని వర్గాల ప్రజల్లోనూ, మహిళల్లోనూ, బిజెపి పార్టీలోనూ తనకు విశేష ఆదరణ పెరిగిందన్నారు. ప్రజల్లో తనకు వస్తున్న ఆదరాభిమానాలను చూసి తట్టుకోలేని కొంతమంది వ్యక్తులు, తనపై అసత్యాలతో దుష్ప్రచారం చేస్తున్నారని వీటిపై తన అభిమానులు స్పందించ వద్దని కంబాల విజ్ఞప్తి చేశారు. అయితే తాను దుష్ప్ర చారం చేసే వ్యక్తుల వివరాలు చెప్పలేనని, వారితో తనకు ప్రాణహాని లేదన్నారు.

బిజెపిలోనే కొనసాగుతా ... పార్టీ అధిష్టాన నిర్ణయాలే శిరోధార్యం... హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్న బిజెపి పార్టీ అంటే తనకు ఇష్టమని, పార్టీ కి ఇబ్బంది లేకుండా ఉండేందుకు రామసేన పేరుతో తాను సొంత సంస్థను స్థాపించి ఆ మేరకు పని చేస్తున్నానన్నారు. తనకు పార్టీలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి నాయకులతో సత్సంబంధాలు ఉన్నాయన్నారు. తనకు పదవి కాంక్ష లేదని, ప్రజాసేవ ముఖ్యమని, అయితే పార్టీ బాధ్యతలు అప్పజెప్పితే పదవి కి సిద్ధమన్నారు. ఈ రెండేళ్లలో 30 వేల మందితో బిజెపికి సభ్యత్వాలు నమోదు చేయించానని, వచ్చే రెండేళ్లలో దేశవ్యాప్తంగా కోటిన్నర సభ్యత్వాలు పూర్తి చేసి మోడీ యాప్ లోకి వెళ్తానని స్పష్టం చేశారు. నూతనంగా జాతీయ అధ్యక్షుడుగా నియమితులైన నితిన్ నితిన్ నబీన్ కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో నాగ రమేషు, నాగ వీరాంజలి, బత్తుల నానాజీ, ఉంగరాల వీరరత్నం రాయపాటి సత్తిబాబు , దాసరి ధర్మరాజు, వరసాల గణేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివాన్చెరువు వద్ద బస్సుల ఢీకొన్న ప్రమాదంలో గాయపడిన విద్యార్థులు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 21:** నగర శివారు దివాన్ చెరువు వద్ద అర్థరాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో నాలుగు బస్సులు ఒకదానికి ఒకటి ఢీకొనడంతో 26మంది విద్యార్థులు గాయపడ్డారు. రెండు ట్రావెల్ బస్సులను, విద్యార్థులతో కూడిన మరో రెండు బస్సులు ఢీకొనడంతో దివాన్చెరువు వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో 26 మందికి పైగా విద్యార్థులు గాయపడ్డారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తెలంగాణలోని నల్గొండ జిల్లా దిండి ప్రాజెక్టు సమీపంలో ఉన్న గుండ్లపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ మోడల్ స్కూల్, కళాశాలకు చెందిన 9, 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు మూడు రోజుల క్రితం విహారయాత్రకు వచ్చారు. మొత్తం 40 మంది బాలికలు, 40 మంది బాలురు, 10 మంది ఉపాధ్యాయులు, సిబ్బంది రెండు బస్సుల్లో అరకు, పాడేరు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. తిరిగి నల్గొండకు బయలుదేరే క్రమంలో అన్నవరం సత్యనారాయణ స్వామిని దర్శించుకుని మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత రాజమండ్రి వైపు వస్తున్నారు. మరో రెండు ట్రావెల్ బస్సులతో పాటు విద్యార్థులతో కూడిన బస్సులు వరుసగా వెళుతున్న క్రమంలో దివాన్చెరువు పరిధిలో ఓ గేదె అడ్డు రావడంతో ముందు వెళ్తున్న ట్రావెల్ బస్సు డ్రైవర్ సడన్బ్రేక్ వేశాడు. దీంతో వెనుక వస్తున్న పిల్లల బస్సులు రెండు, మరో ట్రావెల్ బస్సు ఒకదానినొకటి ఢీకొన్నాయి. రెండు బస్సుల్లోని 26 మంది విద్యార్థులు ఈ ప్రమాదంలో గాయపడ్డారు. సమాచారం అందుకున్న హోంగార్డ్స్ డీఎస్పీ కిరణ్కుమార్, సీఐలు మంగాదేవి, సుమంత్, సిబ్బంది చేరుకొని పరిస్థితిని పర్యవేక్షించారు. అనంతరం గాయపడిన వారిని మూడు అంబులెన్స్లల్లో ప్రభుత్వ ఆసుపత్రికి, మిగిలిన విద్యార్థులను దివాన్ చెరువులోని బాలవికాస్ మందిరానికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రాజానగరం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

## వాసవి పెనుగొండ గా మార్చి హామీ నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం :పెన్ పవర్, జనవరి 21:**ఆర్య వైశ్యులకు ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరి గట్టున ఉన్న కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్య వైశ్యుల ఆహ్వానం మేరకు సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజాది కార్యక్రమాల్లో మార్కండేయేశ్వర స్వామి ఆలయం మాజీ ఛైర్మన్, 23వ డివిజన్ ఇంచార్జ్ యిన్నమూరి దీపు, మాజీ కార్పొరేటర్ యిన్నమూరి రాంబాబు, పి సుభాష్, చొప్పర్ల భద్రరావు తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ వాసవి మాత తమ కుటుంబ సంప్రదాయం కోసం అగ్నిప్రవేశం చేసి ఆత్మార్పణ చేసినట్టు పురాణాలు చెబుతాయన్నారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి త్యాగాన్ని గుర్తుచేస్తూ ఆర్యవైశ్య కులంలో ప్రతిపాదించిన పవిత్ర ఉత్సవమన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం పెనుగొండ మండలంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయం ఆర్యవైశ్యులకు పవిత్ర క్షేత్రమన్నారు. వాసవి మాత ఆత్మర్పణ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా గౌరవిస్తూ, పెనుగొండ మండలాన్ని “వాసవి పెనుగొండ“గా మార్చి కూటమి ప్రభుత్వం వైశ్య కమ్యూనిటీని గౌరవించిందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి అన్నారు. ఆర్య వైశ్యులకు ఇచ్చిన వాగ్దానాన్ని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు.

# అడ్డతీగల లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన మరియు ఉద్యశీ రిజిస్ట్రేషన్ కార్యక్రమం...





**అడ్డతీగల, పెన్ పవర్, జనవరి21:** అడ్డతీగల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్. ఎస్. టి వారి ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన సురక్ష పథకాలు అయినటువంటి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకాలపై మరియు ఉద్యమం సర్టిఫికెట్ ల గురించి ప్రజలకు వివరించారు. ప్రజలందరూ ఈ యొక్క పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరు ఈ యొక్క పథకాలు యందు అవగాహన కలిగి ఉండాలని, అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు . అనంతరం ఉద్యం రిజిస్ట్రేషన్ అవగాహన మరియు నమోదు కార్యక్రమం నిర్వహించారు, ఇందులో సుమారు 60 మంది చిన్న వ్యాపారస్తులు పాల్గొన్నారు. కిరాణా షాపు 27 మంది, కూరగాయల వ్యాపారస్తులు 10 మంది , మినీ ఏటీఎం 2, టైలరింగ్ షాపులు 8 మందికి ఉద్యం రిజిస్ట్రేషన్ అసిస్టెంట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ ఎం.నానిబాబు పైన తెలిపిన వారందరికీ ఉద్యం రిజిస్ట్రేషన్ చేశారు, ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం అప్పారావు, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ ఎం. సుకుమార్, జి విశ్వనాథ్, ఎస్. అనిల్ మరియు ఇండస్ట్రీ ప్రమోషన్ ఆఫీసర్ ఎం నాని బాబు పాల్గొన్నారు.

# పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి. ఎమ్మెల్యే మద్దిపాటి.





**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 21.**
పాడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని స్థానిక శాసనసభ్యులు మద్ది పాటి వెంకట్రాజు అన్నారు. నియోజకవర్గంలోని దేవరపల్లి మండలం రామన్నపాలెం గ్రామపంచాయతీ పరిధిలో పొన్నూరు శాసనసభ్యులు, సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర నెలకొల్పిన సంఘం డైరీ మిల్క్ కూలింగ్ సెంటర్ ను స్థానిక శాసనసభ్యులు వెంకటరాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని దేవరపల్లి మండలంలో 1000 లీటర్ల సామర్థ్యం కలిగిన బల్క్ మిల్క్ శీతలీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు. ఈ ప్రాంతంలో పశువులు ఎక్కువగా ఉన్నాయని వాటి ద్వారా వచ్చే పాలను రైతులు సక్కగా విక్రయించుకోవడానికి ఈ కేంద్రాలు ఎంతగానో ఉపకారిస్తాయి అన్నారు. అంతేకాక పాడి రైతులకు పాలు నిల్వ చేసుకునే సదుపాయం సైతం ఉందన్నారు. అలాగే పాలు నాణ్యతను పరిశీలించుకోవచ్చు అన్నారు. స్వచ్ఛమైన పాలు విక్రయించడం ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చు అని రైతులకు సూచించారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ఇటువంటి శీతలీకరణ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఆర్థికంగా రైతులకు కొంత వెసులు బాటు కలుగుతుందన్నారు. ఇటువంటి కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో ఇటువంటి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే నరేంద్రను అభినందించారు. అనంతరం సంఘం డైరీ చైర్మన్ ఎమ్మెల్యే నరేంద్ర మాట్లాడుతూ ఇటువంటి కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల ఇటు రైతాంగానికి అటు ప్రభుత్వానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడటంతో పాటు రైతులకు ఆర్థిక చేయూత ఇచ్చినట్టు అవుతుంది అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పాడి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుంది అని కొనియాడారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మీరు పాల్గొని అనంతరం శీతలీకారణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, నాయకులు ఈలి శరత్ బాబు, చిన్న బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.జీ మంత్రి వనిత.

# నగరం లో 29 వ డివిజన్‌లో రూ. 23 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం



**రాజమహేంద్రవరం , పెన్ పవర్, జనవరి 21**: అపరిష్కృతంగా ఉన్న 29వ డివిజన్‌లోని సమస్యలకు కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపిస్తోందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 29వ డివిజన్ రంభ వారి వీధిలో రూ. 23 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, సీసీ డ్రైనేజీ నిర్మాణం పనులకు, లో ఓల్టేజీ సమస్య పరిష్కారం కోసం ఏర్పాటు చేయనున్న ట్రాన్స్ ఫార్మర్ కు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ బుదవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, . ప్రజల విన్నతి మేరకు రూ. 23 లక్షల 50 వేల రూపాయలతో 150 మీటర్ల సీసీ రోడ్డు, 300 మీటర్ల డ్రైనేజీలు, 90 మీటర్ల మరో సీసీ రోడ్డు నిర్మించడం జరుగుతోందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత, ఈ డివిజన్‌లో గతంలో రూ. 30 లక్షలతో పనులు పూర్తి చేసామన్నారు. ప్రస్తుతం మరో రూ. 48 లక్షల పనులు మొదలు పెట్టామన్నారు. మొత్తంగా 80 లక్షల పనులు జరుగుతున్నాయన్నారు. ఇంకా రోడ్లు, డ్రైనేజ్ లకు రూ. 2 కోట్ల 13 లక్షలు అవసరమన్నారు. స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుష్కరాల సమయానికి అన్నీ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. విద్యుత్ సమస్యలు కూడా పరిష్కరిస్త న్నామన్నారు. లో వోల్టేజ్ సమస్యకు 11 కేవీ లైన్, ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఒక ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేయడం జరిగిందని, మరొకటి రానున్న వేసవి కాలానికి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇక్కడి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యామ్నాయ రోడ్డు సంహిత డిగ్రీ కాలేజ్ వద్ద ఏర్పాటు చేస్తున్నామని, ప్రజల ఆలోచనలకు తగ్గట్టుగా వారి ఆమోదంతోనే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.





**పెన్ పవర్, ఉంగుటూరు । జనవరి 21**
నారాయణపురం శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం చక్రస్నానంతో ఘనంగా ముగిశాయి. మూడు రోజుల పాటు వైభవోపేతంగా నిర్వహించిన ఈ ఉత్సవాలు, చివరి రోజున భక్తుల భారీ రద్దీతో మరింత మహోన్నతంగా సాగాయి.
ఏలూరు ప్రధాన కాలువ గోదావరి జలాల్లో, స్థానిక శివాలయం సమీపంలోని కాలువ రేవు, పుష్కరిణి ప్రాంతాలు భక్తుల సందోహంతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా తొలుత స్వామివారికి పల్లకీ ఉత్సవం నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామివారితో పాటు సుదర్శన చక్రత్తాళ్వార్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు.
పాలు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, గంధం తదితర ద్రవ్యాలతో స్వామివారికి అభిషేకం చేయగా, భక్తులు భక్తిశ్రద్ధలతో ఆ వేడుకను తిలకించారు. శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో ఆగమ సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.
వేదపండితుల సాయి పర్యవేక్షణలో ఉపనిషత్తు మంత్రాలు, పంచసూక్త పారాయణం, దివ్యప్రబంధ పఠనాలు జరగడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మారుమోగింది. ఒక్కో క్రతువులో ప్రత్యేక పుష్పమాలలతో స్వామివారికి చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.
ఈ కార్యక్రమంలో బొమ్మిడి అనిల్, తవిటి నాయుడు, రాంబాబు, పీవీ సత్యనారాయణ, సూర్య, భీమేశ్వర రావు, దీక్షాధారులు పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేశారు.




**పెన్ పవర్, ఉంగుటూరు । జనవరి 21**
పారిశుధ్యం ఒక నిరంతర ప్రక్రియ అని జిల్లా పరిషత్ సీఈవో ఎం. శ్రీహరి అన్నారు. ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామపంచాయతీ పరిధిలోని సుప్రీం ఎల్‌టీసీ కేంద్రంలో నిర్వహించిన మూడు రోజుల రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలు చూడటానికి పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుధ్య కార్మికులు, క్లాప్ మిత్రులు, సీఆర్పీలు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. వారిని నిరంతరం శిక్షణ కార్యక్రమాల ద్వారా మరింత నైపుణ్యం కలిగిన వారిగా తీర్చిదిద్దితే, వారు తమ విధులను మరింత సమర్థవంతంగా నిర్వర్తించగలుగుతారని పేర్కొన్నారు.
గ్రామస్తుల ఆరోగ్యాన్ని పరోక్షంగా కాపాడుతున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం విషయంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తద్వారా వారు ఎటువంటి ఆటంకం లేకుండా విధులు నిర్వర్తించగలుగుతారని తెలిపారు.
అదేవిధంగా 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి పారిశుధ్య కార్మికులందరికీ జీతాలు సకాలంలో చెల్లించే విధంగా గౌరవ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామస్తులు కూడా పారిశుధ్య కార్మికులకు సహకరించి, పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణానికి భాగస్వాములవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

# కొవ్వూరు నియోజకవర్గ గ్రామ కమిటీల నియామక సమావేశం



**కొవ్వూరు, పెన్ పవర్, జనవరి 21:**నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని, రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ తలారి వెంకట్రావు అన్నారు. కొవ్వూరులోని వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం నియోజకవర్గ గ్రామ కమిటీల నియామకంపై పార్టీ నాయకులతో తలారి వెంకట్రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, మాజీ ఎమ్మెల్యేలు తలారి వెంకట్రావు, జక్కంపూడి రాజా, పార్లమెంటరీ కో-ఆర్డినేటర్ గూడూరి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ పరిశీలకులు గిరిజాల బాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి వై.నాగార్జున యాదవ్ పాల్గొని నాయకులతో మాట్లాడారు. వీరిని నాయకులు తోట రామకృష్ణ చేతుల మీదుగా శాలువాలతో సత్కరించటం జరిగింది. కొవ్వూరు, తాళ్లపూడి, చాగల్లు మండలాలకు కమిటీలను ప్రకటించడానికి నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ గ్రామ, డివిజన్ కమిటీలు, రెండేసి గ్రామాలు కలిపి పరిశీలకులతో సంస్థాగత నిర్మాణాన్ని చేపట్టినట్టు సంస్థాగత నిర్మాణంతో పటిష్టవంతమైన కార్యాచరణతో పార్టీ ముందుకు వెళుతోందని, వైఎస్ జగన్‌ను సీఎంను చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా పనిచేస్తున్నారని వారు పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం కార్యదర్శి బండి అబ్బులు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కంఠమణి రమేష్‌బాబు, ఎంపీపీలు జొన్నకూటి పోసిరాజు, మట్టా వీరాస్వామి, పట్టణ, మూడు మండలాల అధ్యక్షులు చిట్టూరి అన్నవరం, వెంపాటి సురేష్, కొలిశెట్టి నాగేశ్వరరావు, మట్టా వెంకట్రావు, నాయకులు సుంకర సత్యనారాయణ, పిట్టా శ్రీనివాస్ తదితరులు పాల్గొనారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# వెంకటరామిరెడ్డి మృతి బాధాకరం . మాజీ మంత్రి వనిత.



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 21.** సంఘ సేవకుడు, రాజకీయవేత్త ముప్పిడి సుబ్బారెడ్డి తమ్ముడు వెంకటరామిరెడ్డి ఇటీవల గుండె నొప్పితో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తానేటి వనిత స్థానిక నాయకులతో కలిసి మృతిని ఇంటికి వెళ్లారు. ఆయన కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం వెంకటరామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనారోగ్యంతో ఆయన మృతి చెందడం బాధాకరం అన్నారు. ఆమె వెంట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలగా శ్రీరామమూర్తి, కూసం రామ్మోహన్ రెడ్డి, ముల్లంగి శ్యాంసుందర్ రెడ్డి, జుజ్జవరపు అన్నవరం, ముల్లంగి శ్రీనివాసరెడ్డి, సాలి వేణు, గెల్లా శ్రీను, పోతుల అప్పిరెడ్డి, వల్లభనేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానినిధిలో ఘనంగా స్పోర్ట్స్ డే






**సీతానగరం, పెన్ పవర్, జనవరి 21:**సీతానగరం మండలంలోని జ్ఞానినిధి విద్యానికేతన్ పాఠశాలలో స్పోర్ట్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రికెట్, వాలీబాల్ వంటి ఆటలలో పాల్గొన్నారు. ఈ పోటీలను పాఠశాల కరస్పాండెంట్ దాసరి ప్రసన్న లక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రిన్సిపాల్ దాసరి మంగరాజు మాట్లాడుతూ తన తండ్రి కీర్తిశేషులు దాసరి మరిడి రాజు గ్యాపాకర్థం ప్రతి సంవత్సరం జనవరి 21న స్పోర్ట్స్ డే నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని వివిధ ఆటలలో తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీలలో గెలిచిన క్రీడాకారులకు బహుమతులు అందించారు. ఈ వేడుకలో కరస్పాండెంట్ దాసరి లక్ష్మి ప్రసన్న, ప్రిన్సిపాల్ దాసరి మంగరాజు, ఏకాడమిక్ డైరెక్టర్ ప్రసాద్, హెచ్. ఎం. ఫణి, డేవిడ్ రాజు, పి. ఈ. టి. మహేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# చింతూరు సీహెచ్‌సీకి 100 పడకల ఏరియా హాస్పిటల్ హోదా

★ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించిన బేడే సతీష్, జనసేన నాయకులు
★ 56 అదనపు పోస్టులకు ప్రభుత్వ ఉత్తర్వులు




**చింతూరు, పెన్ పవర్ జనవరి 20 :** పోలవరం జిల్లా చింతూరు మండల కేంద్రంలో ఉన్న 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)ను 100 పడకల ఏరియా హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం.8ను విడుదల చేసింది.

ఈ అప్‌గ్రేడేషన్‌తో పాటు ఆసుపత్రికి 56 అదనపు పోస్టులను మంజూరు చేశారు. అప్‌గ్రేడేషన్‌కు సంబంధించి రూ.3.94 కోట్ల నాన్ రికరింగ్, రూ.3.44 కోట్ల రికరింగ్ వ్యయం కేటాయించినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ ప్రభుత్వ నిర్ణయాన్ని చింతూరు మండల ప్రధాన కార్యదర్శి, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బేడే సతీష్‌తో పాటు చింతూరు మండల జనసేన కమిటీ నాయకులు హర్షాతిరేకంగా స్వాగతించారు.

ఈ సందర్భంగా బేడే సతీష్ మాట్లాడుతూ,

ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం చారిత్రాత్మక నిర్ణయం. మారుమూల గ్రామాల ప్రజలకు 100 పడకల ఆసుపత్రి ఎంతో ఉపయోగకరం అని అన్నారు. కొత్తగా మంజూరైన పోస్టుల్లో స్పెషలిస్టు డాక్టర్లు, కేజువాల్టీ అసిస్టెంట్ సర్జన్లు, నర్సింగ్ సిబ్బంది, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, రేడియోగ్రాఫర్లు, పరిపాలనా సిబ్బంది తదితర విభాగాలు ఉన్నాయి. అవసరం లేని ఔట్‌సోర్సింగ్ పోస్టులను తగ్గించాలని ప్రభుత్వం సూచించింది. ఈ వంద పడకల ఏరియా హాస్పిటల్‌ను ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని బేడే సతీష్‌తో పాటు జనసేన నాయకులు కోరారు. ఈ అప్‌గ్రేడేషన్‌కు కృషి చేసిన రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష భాస్కర్ కి, అలాగే గిరిజన ప్రాంతాల వైద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రధాన కార్యదర్శి, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్ బేడే సతీష్ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, వీర మహిళ తీగల కవిత, ఉపాధ్యక్షులు తీగల రవి, కార్యదర్శి కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# లారీ దగ్ధం



**చింతూరు, పెన్ పవర్ జనవరి 21:** ఒడిస్సా రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ మీదిగా తెలంగాణ రాష్ట్రం భద్రాచలం సారపాకలోని ఐటీసీ పేపర్ మిల్లుకు జామాయిల్ లోడుతో వెళ్తున్న ఒడి 24 డి 6679 నంబర్ గల లారీ, బండిరేవు ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. ప్రయాణం మధ్యలో లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో డ్రైవర్ అప్రమత్తమై వాహనం నుంచి బయటకు వచ్చాడు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. అయితే లారీతో పాటు అందులో ఉన్న జామాయిల్ లోడు పూర్తిగా కాలిపోయినట్లు తెలుస్తోంది.

సమాచారం అందుకున్న స్థానికులు, అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అగ్నిప్రమాదానికి గల పూర్తి కారణాలు, నష్ట వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# పోణంగి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో డ్రోన్ ద్వారా సామూహిక పిచికారీ



**ఏలూరు జనవరి 21 పెన్ పవర్ :** ఏలూరు మండలం పోణంగి గ్రామంలో బుధవారం ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజరు డిపియం బి.వెంకటేష్ సూచనలు మేరకు రైతు మరిపూడి హరిబాబు తన 13 ఎకరాల పెసర పంటలో ప్రకృతి వ్యవసాయ విధానాలను అమలు చేశారు. రసాయన వ్యవసాయంలో పురుగుమందులు వినియోగం వల్ల అధిక ఖర్చులు మరియు ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని రైతులు పేర్కొన్నారు. వాటికి ప్రత్యామ్నాయంగా ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించడం ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గించు కోవచ్చని, అనారోగ్య సమస్యలు నివారించవచ్చని తెలిపారు. ఈ క్రమంలో తన పొలంలో సామూహికంగా డ్రోన్ సహాయంతో 13 ఎకరాల్లో పిచికారీ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ పిచికారీలో వేపగింజలు కషాయం, చేపబెల్లం ద్రావణం, మరియు జీవ అమృతంను కలిపి వినియోగించా మని తెలిపారు. ఈ విధానం ద్వారా పంటలకు సహజరక్షణ లభించడంతో పాటు నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని, పంట ఉత్పాదకత కూడా పెరుగుతుందని వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ విధానాలు రైతులకు ఆర్థికంగా ఆరోగ్యపరంగా లాభదాయకమని పేర్కొంటూ ఇతర రైతు సోదరులు అందరూ కూడా ఈ విధానాలను అనుసరించాలని వారు సూచించారు.

# మనం ఇచ్చే రక్తం మరొకరికి జీవం





నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా చింతూరులో రక్తదాన శిబిరం

**చింతూరు, పెన్ పవర్ జనవరి 21:** ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా జనవరి 23, 2026 మండలంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ చింతూరు మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ తెలిపారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష భాస్కర్ సూచనల మేరకు, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా అవసరమైన రోగులకు రక్తం అందించి ప్రాణాలు కాపాడాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

ఈ రక్తదాన శిబిరం ఉదయం 9 గంటల నుంచి చింతూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద జరుగుతుంది. చింతూరు మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

రక్తదానం చేయదలచిన వారు ముందుగా తమ పేరును నమోదు చేసుకోవడానికి 9573725677 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

మనం ఇచ్చే రక్తం మరొకరికి జీవం అనే నినాదంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని మొహమ్మద్ జమాల్ ఖాన్ తెలిపారు.

# కృషి విజ్ఞాన కేంద్రం (కె.వి.కె), వెంకటరామన్నగూడెం లో రెండవ రోజున రైతులకు శిక్షణ





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 21.** డా. వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం (కె.వి.కె), వెంకటరామన్నగూడెం లో రెండవ రోజున రైతులకు ఉద్దేశించిన విధంగా "శాస్త్రీయ తేనెటీగల పెంపకం" అంశంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం లో భాగం గా డా. విజయలక్ష్మి, సీనియర్ సైంటిస్ట్ & హెడ్, కెవికె మరియు డా. ఉదయ శ్రీ, సైంటిస్ట్, వక్తలుగా హాజరయ్యి., తేనెటీగల రకాలు, జీవన దశలు (ఆకృతి, జీవశాస్త్రం, ప్రవర్తన), ఏపియరీ స్థాపన, తేనెటీగల రకాలు & బీ బ్లాక్, ఐడిబిఐ సందర్శన, కెవికె లో గల తేనెటీగల రకాలు & జీవన దశలు వంటి అంశాలను ప్రసంగించారు.

## నేషనల్ హైవే 516 పై అదుపుతప్పి కారు బోల్తా ఇద్దరికి తీవ్ర గాయాలు...

**అడ్డతీగల, పెన్ పవర్, జనవరి21:** బుధవారం సాయంత్రం అడ్డతీగల మండలం గౌరయ్యపేట వద్ద నేషనల్ హైవే 516 టోల్ గేటు దగ్గరలో కారు అదుపుతప్పి కల్వర్టులోకి దూసుకెల్లడంతో, కారులో ప్రయాణిస్తున్న కొయ్యూరు మండలం నడింపాలెం గ్రామానికి చెందిన పందాల. శివ, పాలపర్తి. సత్యనారాయణ లకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సహాయంతో అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం రాజమండ్రిల తరలించారు.




## బూరుగుపూడి గ్రామంలో కంటే గణపతిని జక్కంపూడి రాజా పరామర్శ..



**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 21:** బూరుగుపూడి మాజీ సొసైటీ అధ్యక్షులు కంటే చంటియ్య మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుమారుడు టీడీపీ నాయకులు కంటే గణపతిని మరియు కుటుంబసభ్యులకు మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా మరియు జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు కంటే వినయ్ తేజ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంటే సత్తిబాబు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బలుసులమ్మ జాతరలో అందరూ భాగస్వాములు కావాలి :ఎమ్మెల్యే బొలిశెట్టి

★ జాతరకు మొదటి విరాళంగా రూ.5,55,555 లను ఇచ్చిన ఎమ్మెల్యే కుటుంబం.





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 21.** తాడేపల్లిగూడెం గ్రామదేవత శ్రీ శ్రీ బలుసులమ్మ జాతర మహోత్సవంలో నియోజకవర్గంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్‌అన్నారు.

బలుసులమ్మ అమ్మవారి జాతర మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం 1 వార్డు గణేష్ నగర్ వినాయకుని గుడి దగ్గర నుంచి అమ్మవారి ఆహ్వాన పత్రికతో పాటు, పసుపు,కుంకుమ,గాజులు ప్రతి ఇంటికి ఎమ్మెల్యే శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.మార్చి 12న ప్రారంభమయ్యే అమ్మవారి జాతర నిమిత్తం ఎమ్మెల్యే కుటుంబం మొదటి విరాళంగా రూ.5,55,555 లను ప్రకటించి నగదును ఆలయ చైర్మన్ శ్రీరంగం అంజి బాబు,కార్య నిర్వహణాధికారి బి.వి. చంద్రశేఖర్ లకు అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాడేపల్లిగూడెం ప్రజల ఇలవేల్పు బలుసులమ్మ తల్లి ఆశీస్సులతో ఊరు సుభిక్షం గా ఉందని అన్నారు.వివాహాల సందర్భంలో అమ్మ వారికి పానకాలు సమర్పించటం తరతరాలుగా వస్తున్న ఆచారమని అన్నారు. 2014లో జాతర జరిపించామని అమ్మ వారి కృపతో ఇప్పుడు మళ్ళీ అవకాశం వచ్చిందన్నారు. జాతర నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా నిర్వాహకులు శ్రద్ధ వహించాలని అన్నారు. ముఖ్యంగా ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకంగా ఉండాలని, ఎటువంటి అపవాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. దేవుడి సొమ్ము విషయంలో పవిత్రంగా ఉండాలని, వృధా చేయకుండా ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని సూచించారు. బలుసులమ్మ ఆలయ కమిటీ సభ్యులే కాకుండా తాడేపల్లిగూడెం పట్టణం, నియోజకవర్గంలోని వివిధ దేవాలయాల నిర్వాహకులను భాగస్వాములను చేయాలని సూచించారు. బలుసులమ్మ ఆలయంలో శాశ్వత అన్నదాన పథకానికి రూపకల్పన చేయాలని కోరారు. బలుసులమ్మ జాతర తాడేపల్లిగూడెం ప్రజలకుఈ సంవత్సరంలో రెండో సంక్రాంతి కావాలని, నిర్వహణ కమిటీ ఆదిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి రాజేష్, శ్రీరంగం అంజి, బివి చంద్రశేఖర్ సింహపురి జువెలరీ మహేష్ దాట్ల జగన్నాథరాజు, ఈవో పట్నాల రాంపండు, నీలం సురేష్, చవాకుల రమణ, చాపల రమేష్, పాలూరి వెంకటేశ్వరరావు, పుల్లా బాబి, ఎన్ వి సత్యనారాయణ, దినేష్ యాదవ్, మద్దాల మణికుమార్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జనసేన సమావేశానికి అధిక సంఖ్యలో తరలి రావాలి. బాపిరాజు.



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 21.** నియోజకవర్గంలోని నల్లజర్ల మండల జనసేన పార్టీ సమావేశం గురువారం సాయంత్రం జరుగుతుందని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చోడసాని బాపిరాజు అన్నారు. మండల పరిధిలోని ఆవపాడు గ్రామంలో సర్పంచ్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అచ్యుత సత్యనారాయణ గృహంలో సాయంత్రం నాలుగు గంటలకుసమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డి గార్ల సువర్ణ రాజు హాజరవుతున్నారని తెలిపారు. సమావేశంలో పార్టీ భవిష్యత్, అభివృద్ధి, నాయకుల పనితీరు, పార్టీ ప్రతిష్టకు సమిష్ఠ కృషి తదితర విషయాలపై చర్చించడం జరుగుతుందన్నారు. మండలంలోని జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని బాపిరాజు పిలుపునిచ్చారు.

## తాడేపల్లిగూడెం వైసీపీకి కొత్త ఉత్సాహం

వైఎస్ జగన్‌ను కలిసిన ఇంచార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ । జనవరి 21 :** తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిను తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో పార్టీ ప్రస్తుత పరిస్థితులు, సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించే దిశగా సమష్టి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## ఊభపాలెం గ్రామంలో తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన

★ గర్భిణీలకు సీమంతం-చిన్నారులకు టీకాలు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 21**: గూడెం కొత్త వీధి పీహెచ్‌సీ, రింతాడ1 సచివాలయం పరిధిలోని ఉబా పొలం గ్రామంలో సోమవారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు అవసరమైన టీకాలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా తల్లులకు తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రి పాలను తాగించాల్సిన అవసరాన్ని వివరించారు. ముర్రి పాలు శిశువులో రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు అలర్జీల ప్రమాదాన్ని తగ్గిస్తాయని, సరైన పోషకాహారం అందించి సులభంగా జీర్ణమై ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పిస్తాయని తెలిపారు.అలాగే తల్లి పాల ద్వారా తల్లిబిడ్డల మధ్య బంధం బలపడుతుందని, తల్లుల్లో అండాశయ మరియు రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని పేర్కొన్నారు. గర్భధారణ తర్వాత శరీరం పునరుద్ధరణకు తల్లి పాలు సహకరిస్తాయని, ప్రసవం అనంతరం త్వరగా కోలుకోవడంతో పాటు బరువు తగ్గేందుకు కూడా దోహదపడుతుందని వివరించారు.ప్రతి గర్భవతి తప్పనిసరిగా ఆసుపత్రిలోనే కాన్పు చేయించుకోవాలని, కాన్పుకు 10 రోజుల ముందుగానే బర్త్ హోంలో చేరాలని సూచించారు. అలాగే పిల్లలకు సకాలంలో అన్ని టీకాలు వేయించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడీఎస్ సూపర్వైజర్ మోహిని, రింతాడ1 సచివాలయం మహిళా పోలీసు శాంతి, ఎంఎల్‌హెచ్‌పి నిర్మల, హెల్త్ అసిస్టెంట్ ఎం. సత్యనారాయణ, ఏఎన్ఎం యోగిత, జీఎస్ ఏఎన్ఎం పద్మ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

★ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ అమిత్ సింగ్లా



**పాడేరు, పెన్ పవర్, జనవరి 21:** ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుంటూ గిరిజన రైతులు ఆర్థికంగా ఎదగాలని సెంట్రల్ నోడల్ ఆఫీసర్ (గ్రావీణఱఫ్) శ్రీ అమిత్ సింగ్లా ఆకాంక్షించారు. బుధవారం ఆయన లంబసింగి, తాజంగి, రాజుపాకల ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి పనులను, సాగు క్షేత్రాలను పరిశీలించారు.

ముందుగా లంబసింగిలో పర్యటించిన ఆయన, అక్కడ సాగవుతున్న స్ట్రాబెర్రీ తోటలను సందర్శించారు. వీటితో పాటు ఆధునిక పద్ధతుల్లో పండిస్తున్న జుకినీ , బ్రొకోలి మరియు ఫ్లోరికల్చర్ (పూల తోటలను) పరిశీలించారు. పంట పెట్టుబడి, మార్కెటింగ్ సౌకర్యాలు, రైతులకు వస్తున్న దిగుబడి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం తాజంగి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ రబీ సీజన్‌లో నూతనంగా 700 ఎకరాల్లో సాగు చేపట్టిన వేరుశనగ ప్లాట్లను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన చేతుల మీదుగా రైతులకు మినుము మరియు వేరుశనగ విత్తనాలు, సైకిల్ వీడర్స్, వేప నూనెను పంపిణీ చేశారు.

రాజుపాకలలోని "లంబసింగి ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ గ్రూప్" ను సందర్శించిన అమిత్ సింగ్లా, అక్కడ ఏర్పాటు చేసిన సోలార్ డ్రైయర్, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లను పరిశీలించారు. ఐటీడీఏ , హార్టికల్చర్ శాఖల సబ్సిడీతో నడుస్తున్న చెక్కీలు, పచ్చళ్ళు, చిప్స్ తయారీ కేంద్రాలను ఆయన అభినందించారు. గిరిజన ఉత్పత్తులకు సరైన వేదిక కల్పించడం ద్వారా రైతులకు మంచి లాభాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు.

రైతుల పురోగతి పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం రైతులకు అండగా ఉంటూ వారిని ప్రోత్సహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయన విశాఖపట్నంకు తిరుగు ప్రయాణమయ్యారు.

ఈ పర్యటనలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశు వర్ధక శాఖ, లీడ్ బ్యాంక్ మేనేజర్, జిల్లాకు సంబంధించిన వ్యవసాయ ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠాధిపతి మతాతీత బ్రహ్మర్షి శ్రీ ఉమర్ అలీషా గారిచే ఆధ్యాత్మిక ప్రసంగం







**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 21.** శ్రీదేవి మహంకాళమ్మతల్లి జాతర ఉత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠాధిపతి మతాతీత మానవతామూర్తి సద్గురు, బ్రహ్మర్షి శ్రీ ఉమర్ అలీషా గారిచే ఆధ్యాత్మిక ప్రసంగం కార్యక్రమం నిర్వహించారు.

శ్రీ ఉమర్ అలీషా తన ప్రసంగంలో ఆధ్యాత్మిక భావం పెంపొందించుకోవడం యొక్క అవశ్యకత తెలియజేస్తూ సమస్త సమస్యలకు మూలమైన అరిషడ్వర్గాలు అనగా కామ, క్రోధ,లోభ, మోహ,మద, మాత్సర్యాలు ను జయించడం ద్వారా మోక్షం పొందవచ్చని వివిధ మత సారాలు చెబుతున్నాయి. కాని అందరికీ వాటిని వినడం తప్ప ఆచరించడం చేయలేకపోతున్నారు, అటువంటి వారికి సద్గురు సమక్షంలో సరియైన ఆధ్యాత్మిక జ్ఞానం ద్వారా సాధించుకోవచ్చు.

ఆధ్యాత్మిక, తత్వ జ్ఞానం ద్వారా మానవాళి సరైన మార్గంలో నడుస్తుందని సద్గురు శ్రీ ఉమర్ అలీషా తన ప్రసంగంలో తెలియజేశారు.

ఈ ఆధ్యాత్మిక ప్రసంగన కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ సభ్యులు అందజేశారు.

ఈ కార్యక్రమంనకు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి స్వరాజ్యలక్ష్మి, యోగ గురువు కరిబండి రామకృష్ణ, తాడేపల్లిగూడెం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి ఈతకోట తాతాజీ, గట్టిం మాణిక్యాలరావు, గమిని సుబ్బారావు గారు, ఖీఖీఖీ డైరెక్టర్ ఓ.పి. గోయెంక, పసల చంటిగారు తదితరుల పుర ప్రముఖులు విచ్చేశారు.

ఈ కార్యక్రమలను నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అద్యక్షులు శ్రీ యెగ్గిన నాగబాబు, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

# జనసేన పార్టీ నుండి సూర్య చంద్ర ను సస్పెండ్ చేయాలి...

నాతవరం మండల జనసేన పార్టీ యూత్ అధ్యక్షులు బైనం మురళి.......



**నాతవరం పెన్ పవర్ (జనవరి 21):** నర్సీపట్నం నియోజకవర్గ పాయింట్ ఆఫ్ ది కాంటాక్ట్ రాజాన వీర సూర్య చంద్ర తీరు పై అసహనం వ్యక్తం చేస్తున్నామని నాతవరం మండల జనసేన పార్టీ యూత్ అధ్యక్షులు బైనం మురళి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన నాతవరంలో గల కోటమ్మ తల్లి వనములో జనసేన పార్టీ మండల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బైనం మురళి మాట్లాడుతూ ఇటీవల తరచూ వివాదాల్లో తలదూర్చి వార్తల్లో నిలుస్తున్న రాజాన వీర సూర్య చంద్ర పై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన అన్నారు.కొద్ది రోజులు ముందు నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో మద్యం సేవించి పార్టీ ప్రతిష్టని భంగం కలిగించారని ఇప్పుడు ఒక మహిళలని రాజాన వీర సూర్య చంద్ర శారీరకంగా మరియు మానసికంగా ఇబ్బంది గుర్చేస్తున్నారని సదురు మహిళ నాతవరం పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని తెలిసి పార్టీ తరుపున సూర్య చంద్ర చర్యలను ఖండిస్తూ ఆ మహిళకు జనసేన పార్టీ మద్దతు ఉంటుందని ఆయన తెలియజేశారు.తక్షణమే ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు,జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూర్యచంద్ర పై చర్యలు తీసుకొని పార్టీ నుంచి సస్పెండ్ చెయ్యాలి ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వేగిశెట్టి శ్రీను,లంక సతీష్, బద్రి,అశోక్,చినరాజు,నాతవరం జనసేన మహిళా అధ్యక్షురాలు కొరుప్రోలు సత్య,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి...!

రైతులకు పశు వైద్యాధికారి రాజేష్ పిలుపు



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 21**:రాష్ట్ర ప్రభుత్వము, పశుసంవర్ధక శాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఉచిత పశు ఆరోగ్య శిభిరాలు" సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి రాజేష్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పెద మాకవరం పంచాయతీలో పశు వైద్యాధికారులు డాక్టర్ కే రాజేష్ కుమార్, డాక్టర్ ప్రసన్న కుమార్ వారి ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ...ఈనెల 31 వరకు జరిగే ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పంచాయతీలలో పశువులకు వ్యాధి నిర్ధారణ చేసి తగిన మందులు అందించబడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీలోని 98 పశువులకు వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స అందించారు. 20 పశువులకు చూలు తనిఖీలు నిర్వహించి, చూలు కట్టని పశువుల్లో వ్యాధిని గుర్తించి మందులను అందించారు.అలాగే 128 పెద్ద పశువులకు, 45 దూడలకు, 260 జీవాలకు నట్టల నివారణ మందులు అందించి, 183 కోళ్లకు టీకాలు వేశారు. అనంతరం రైతులు మరియు గ్రామ పెద్దలతో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ కే రాజేష్ కుమార్ మాట్లాడుతూ...పశు పోషణ మరియు శాస్త్రీయ యాజమాన్యంలోని మెలకువలు గురించి రైతులకు వివరించారు. డాక్టర్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ... ప్రస్తుతం 85% సబ్సిడీ తో పశు భీమా పథకం అమలులో ఉందని రైతులు తమ పశువులకు భీమా ( ఇన్సూరెన్స్) చేయించుకోవాల్సిందిగా సూచించారు. ఈ పథకంలో నాటు జాతి ఆవులు, గేదెలకు మరణించిన తర్వాత 15 వేల రూపాయల వరకు భీమా వర్తిస్తుందని అందుకుగాను రైతు కేవలం 144 రూపాయలు చెల్లిస్తే చాలు అన్నారు. అలాగే మేలు జాతి ఆవులు, గేదెలకు 30 వేల రూపాయల భీమాకు గాను 288 రూపాయలు వరకు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు, గరిష్టంగా ఒక రైతు 10 ఆవులు లేదా గేదెలు, 100 గొర్రెలు లేదా మేకలు, 50 పందుల వరకు బీమా చేయించుకోవచ్చు అని తెలిపారు . ఈ భీమా మూడు సంవత్సరాల వరకు వర్తిస్తుందని ఈ మూడు సంవత్సరాల కాలంలో పశువు మరణించినట్లయితే భీమా తాలూకా అమౌంట్ నేరుగా రైతు ఖాతాలోకి జమ చేయబడుతుందని తెలిపారు. అలాగే గొర్రెలు మేకలలో 27 రూపాయలు చెల్లిస్తే అవి మరణించిన అనంతరం ఒక్కో మేక లేదా గొర్రె కు 6000 రూపాయలు చొప్పున బీమా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సెగ్గే నూకాలమ్మ, వైస్ సర్పంచ్ సాతా మనోహర్, పెస కమిటీ సభ్యులు జర్రా సురేష్, జె వి ఓ ఆశా జ్యోతి, వి ఏ శ్రీనివాస్, గ్రామ పెద్దలు రైతులు, సిబ్బంది పాల్గొన్నారు

# కేకే లైన్ లేకుండా విశాఖ రైల్వే డివిజన్‌కు ఒప్పుకోం: కేకే రాజు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 21 :** కీలకమైన కొత్తవలసకిరండూల్ రైల్వే లైన్ (కేకే లైన్)ను విశాఖ రైల్వే డివిజన్‌లో కొనసాగిం చాల్సిందేనని, ఉత్తరాంధ్రకు నష్టం జరిగితే చూ స్తూ ఊరుకోమని విశాఖ జిల్లా వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేకే రాజు స్పష్టం చేశారు. ఈ అంశంపై త్వరలోనే వైయస్సార్సీపీ ఆధ్వ ర్యంలో ఉద్యమ కార్యాచరణ చేపడతామని ఆయన ప్రకటించారు.విశాఖ జిల్లా వైయస్సా ర్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కేకే రాజు, రైల్వే బోర్డు నిర్ణయాలతో ఉత్తరాంధ్ర ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యధిక ఆదాయం ఇచ్చే కేకే లైన్‌ను విశాఖ డివిజన్ పరిధి నుంచి తొలగించి ఒడిశాలోని రాయగడ డివిజన్‌కు కట్టబెట్టడం వల్ల విశాఖ డివిజన్ స్వయం స మృద్ధి దెబ్బతింటుందని ఆయన అన్నారు. అయినప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు, కూటమి ఎంపీలు చోద్యం చూస్తున్నారని విమర్శించారు.విశాఖ అభివృద్ధి చెందితే అమరావతి రియల్ ఎస్టేట్‌కి నష్టం జరుగుతుం దనే ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధిని నిర్వీర్యం చేస్తోందని కేకే రాజు ఆరోపించారు. అందులో భాగంగానే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను విడతల వారీగా ప్రైవేటుపరం చేయడం, విశాఖ మెట్రో ప్రాజెక్టును పక్కన పెట్టడం, కీలక రైల్వే ప్రాజెక్టులపై ఉదాసీనంగా వ్యవహరించడం జరుగుతోందన్నారు. వైయస్సా ర్సీపీ హయాంలోనే విశాఖ రైల్వే జోన్‌కు కేంద్రం ఆమోదం తెలిపిందని, 2024 ఫిబ్రవరి 28న ఉత్తర్వులు కూడా జారీయ్యాయని గుర్తు చేశా రు. అప్పట్లో వాల్తేర్ రైల్వే డివిజన్‌ను కొనసాగి స్తూ విశాఖ కేంద్రంగా జోన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చి న తరువాత అత్యధిక రాబడినిచ్చే కేకే లైన్‌తో పాటు పలాసఇచ్ఛాపురం వంటి సెక్షన్లను విశాఖ డివిజన్ నుంచి తొలగించారని అన్నారు.

ఈ విభజన విధానం వల్ల ఉత్తరాంధ్ర ప్రాంతానికి తీరని నష్టం జరుగుతుందని, రాష్ట్రం నుంచి ముగ్గురు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ ఈ అన్యాయాన్ని అడ్డుకోలేకపోయారని కేకే రాజు మండిపడ్డారు. ఢిల్లీలో చక్రం తిప్పుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్న సీఎం చంద్రబాబు, ఉత్తరాంధ్ర ప్రయోజనాల విషయంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.కేకే లైన్‌తో కూడిన విశాఖ రైల్వే డివిజన్ కోసం వైయస్సా ర్సీపీ గతంలోనే అలుపెరగని పోరాటాలు చేసిం దని, ఇప్పుడు కూడా అదే విధంగా ఉద్యమ కార్యాచరణతో ముందుకు వెళ్తామని కేకే రాజు తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే కూటమి నేతలు కూడా వైయ స్సార్సీపీతో కలిసి ఈ పోరాటంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## సికిల్ సెల్ ఎనీమియా పోస్టర్ ఆవిష్కరించిన దొన్నుదొర.



**అరకులోయ పెన్ పవర్ 21** :అరకులోయ మండల కేంద్రం మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం సికిల్ సెల్ ఎనీమియా గోదపత్రికను అరకు టీడీపీ ఇంచార్జ్ దొన్నుదొర ఆవిష్కరించారు.జనవరి 24న జరిగే సికిల్ సెల్ ఎనీమియా అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొంటారని టీడీపీ శ్రేణులు ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. అరకు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఆర్టీసీ విజయనగరం రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొరను ఆహ్వానించిన సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ బృందం దొన్నుదొర చేతుల మీదగా పోస్టర్ ఆవిష్కరణ చేశారన్నారు. సికిల్ సెల్ ఎనీమియా గూర్చి అందరూ అవగాహన చేసుకోవాలనీ,కూటమి ప్రభుత్వం చొరవతో నేడు అరకు ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని, రక్తహీనత ఉన్న వారికి బ్లడ్ బ్యాంక్ అందుబాటులో ఉంటుందనీ దొన్నుదొర తెలిపారు.గిరిజన ప్రాంతంలో అధికంగా సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నారనీ. అవగాహన పరచడం ఎంతో అవసరమనీ,అందరూ తేది.24.జనవరి.2026 తేదీన అరకు ప్రభుత్వ మహిళా కళాశాలలో జరిగే సికిల్ సెల్ ఎనీమియా అవగాహన సదస్సులో పాలుపంచుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వంతల వెంకటరావు అరకు నియోజకవర్గ అధికార ప్రతినిధి గేన్ను బాలుదొర,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

పిఐటి ఎన్డిపిఎస్ చట్టం క్రింద వ్యక్తి అరెస్టు



**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 21)** :గంజాయి రవాణాపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. ఒక ప్రక్క యువత గంజాయి వైపు ఆకర్షితులు కాకుండా అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తూనే, మరోప్రక్క గంజాయి రవాణాకు పాల్పడే వారిపైనా, వారికి సహకరించే వారిపైన కేసులు నమోదు చేస్తున్నారు. తాజాగా నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గబ్బాడకు చెందిన మాకిరెడ్డి రాజశేఖర్ పై పిఐటి ఎన్డిపిఎస్ చట్టాన్ని ప్రయోగించారు. ఇప్పటికే మూడుసార్లు గంజాయి కేసులలో అరెస్ట్ అవ్వడమే కాకుండా, అదే పంథాను కొనసాగిస్తూ, సమాజానికి హానికరంగా మారడంతో అనకాపల్లి జిల్లా ఎస్పి తుహిన్స్ సిన్హా ఆదేశాల మేరకు నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో రూరల్ సీఐ రేవతమ్మ కేసు నమోదు చేశారు. సిఐ రేవతమ్మ కేసు నమోదు చేయడమే కాకుండా ఎస్సై రాజారావు మరియు సిబ్బంది సహకారంతో నిందితుడు రాజశేఖర్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. జిల్లాలో గంజాయి వ్యాపారం చేసినా, రవాణాకు సహకరించినా, నిందితులకు మధ్యవర్తిత్వం చేసినా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హెచ్చరించారు. అదేవిధంగా గంజాయి రవాణాకు పాల్పడే వారిని గుర్తించడం జరుగుతుందని, వారిపై పిఐటి ఎన్ డి పి ఎస్ చట్టాన్ని ప్రయోగించి, వారి ఆస్తులను జప్తులు చేయడం జరుగుతుందన్నారు. గంజాయి రవాణాకు సంబంధించి అందరి పైనా నిఘా ఉందని, అక్రమాలకు పాల్పడితే అరెస్టులు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో రెండో స్థానానికి పడిపోయిన కోహ్లీ... నెంబర్ వన్ ఎవరంటే...!

- ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకులు విడుదల
- అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్న న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్
- భారత్‌తో సిరీస్‌లో మిచెల్ అద్భుత ప్రదర్శన
- మూడు వన్డేల సిరీస్‌లో 352 పరుగులతో సత్తా చాటిన కివీస్ ఆల్ రౌండర్
- మిచెల్ ఖాతాలో 845 పాయింట్లు, కోహ్లీ ఖాతాలో 795 పాయింట్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో తన అగ్రస్థానాన్ని కోల్పోయాడు. న్యూజిలాండ్ ఆల్ రౌండర్ డారిల్ మిచెల్ అద్భుత ప్రదర్శనతో అతడిని వెనక్కి నెట్టి నెంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచాడు. ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఈ మార్పు చోటుచేసుకుంది.

ఇటీవల భారత్‌తో ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లో డారిల్ మిచెల్ అసాధారణ ఫామ్‌తో చెలరేగాడు. ఈ సిరీస్‌లో ఏకంగా 352 పరుగులు సాధించాడు. ఇందులో రెండు శతకాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా నిర్ణయాత్మక మూడో వన్డేలో మిచెల్ 137 పరుగులతో రాణించి జట్టుకు చారిత్రక సిరీస్ విజయాన్ని అందించాడు. ఇదే మ్యాచ్‌లో కోహ్లీ కూడా శతకం (124) బాదినప్పటికీ, మిచెల్ ఇన్నింగ్స్ ముందు అది సరిపోలేదు. సిరీస్ ఆసాంతం చూపిన ఈ నిలకడైన ప్రదర్శన అతడి ర్యాంకింగ్‌ను అమాంతం పెంచింది.

తాజా ర్యాంకింగ్స్ ప్రకారం, డారిల్ మిచెల్ 845 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, విరాట్ కోహ్లీ 795 పాయింట్లతో రెండో స్థానానికి పడిపోయాడు. వీరి తర్వాత ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన ఇబ్రహీం జద్రాన్, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. గతేడాది నవంబర్‌లో కేవలం మూడు రోజులు మాత్రమే నెంబర్ 1 స్థానంలో ఉన్న మిచెల్, ఇప్పుడు మరోసారి ఆ ర్యాంకును దక్కించుకోవడం విశేషం.

# ఐపీఎల్ 2026 షెడ్యూల్‌పై ఎన్నికల ప్రభావం.. వేదికలపై ఫ్రాంచైజీల మల్లగుల్లాలు

- రాష్ట్రాల ఎన్నికల కారణంగా ఐపీఎల్ 2026 షెడ్యూల్ విడుదలలో జాప్యం
- ఎన్నికల తేదీలు ఖరారయ్యాకే షెడ్యూల్ ప్రకటిస్తామన్న బీసీసీఐ
- ఆర్‌సీబీ, రాజస్థాన్ రాయల్స్ హోం గ్రౌండ్స్‌పై వీడని సందిగ్ధత
- వారం రోజుల్లో వేదికలు ఖరారు చేయాలని ఫ్రాంచైజీలకు ఆదేశం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ షెడ్యూల్ విడుదలలో జాప్యం జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో జరగనున్న ఎన్నికల తేదీలను ఎన్నికల సంఘం ప్రకటించే వరకు వేచి చూడాలని బీసీసీఐ నిర్ణయించింది. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఫ్రాంచైజీలు తమ హోం గ్రౌండ్స్ విషయంలో ఇంకా స్పష్టత ఇవ్వకపోవడం కూడా ఈ ఆలస్యానికి మరో కారణంగా తెలుస్తోంది. అసోం, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల తేదీలు ఖరారైన తర్వాతే వాటికి ఇబ్బంది కలగకుండా ఐపీఎల్ షెడ్యూల్‌ను రూపొందించాలని బీసీసీఐ భావిస్తోంది. "ఎన్నికల తేదీల ప్రకటన కోసం ఎదురుచూస్తున్నాం. అవి ఖరారయ్యాక, మ్యాచ్‌లకు, పోలింగ్‌కు అడ్డంకులు లేకుండా షెడ్యూల్ తయారు చేస్తాం" అని బీసీసీఐ వర్గాలు ఐఏఎన్ఎస్‌కు తెలిపాయి.

**ఆర్‌సీబీ, ఆర్ఆర్ ఫ్రాంచైజీల హోం గ్రౌండ్స్‌పై గందరగోళం**

మరోవైపు ఆర్‌సీబీ, ఆర్ఆర్ ఫ్రాంచైజీల హోం గ్రౌండ్స్‌పై నెలకొన్న గందరగోళం కూడా షెడ్యూల్‌పై ప్రభావం చూపుతోంది. గతేడాది ఐపీఎల్ 2025 విజయోత్సవాల సమయంలో చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించడంతో అక్కడ మ్యాచ్‌ల నిర్వహణను నిలిపివేశారు. ఇటీవల కొన్ని షరతులతో కూడిన అనుమతులు లభించినప్పటికీ, ఆర్‌సీబీ తమ హోం మ్యాచ్‌లన్నీ బెంగళూరులోనే ఆడుతుందా? లేక కొన్ని మ్యాచ్‌లను రాయ్‌పూర్‌కు తరలిస్తుందా? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

ఇక, రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ (ఆర్‌సీఏ)లో నెలకొన్న పరిపాలనా సమస్యల కారణంగా జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియం లభ్యతపై సందేహాలున్నాయి. ఈ క్రమంలో పుణే వంటి బ్యాకప్ వేదికను సిద్ధం చేసుకోవాలని బీసీసీఐ ఇప్పటికే రాజస్థాన్ ఫ్రాంచైజీకి సూచించింది. ఈ రెండు ఫ్రాంచైజీలు తమ హోం వేదికలను వారం రోజుల్లో ఖరారు చేయాలని బీసీసీఐ ఆదేశించినట్లు సమాచారం. ఈ రెండు అంశాలు తేలిన తర్వాతే ఐపీఎల్-2026 పూర్తి షెడ్యూల్‌పై స్పష్టత రానుంది.

# అన్ని వరల్డ్ కప్‌లు ఆడాను.. ఇంట్లో కూర్చొని టోర్నీ చూడడం కొత్తగా అనిపిస్తుంది: రోహిత్ శర్మ



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా దిగ్గజ క్రికెటర్ రోహిత్ శర్మకు ఎవరికీ లేని ఒక ప్రత్యేక రికార్డ్ ఉంది. అదేంటో కాదు ఇప్పటివరకు జరిగిన అన్ని టీ20 వరల్డ్ కప్ టోర్నీలు హిట్ మ్యాన్ ఆడేశాడు. 2007లో తొలిసారి మొదలైన టీ20 వరల్డ్ కప్ లో రోహిత్ ప్లేయర్ గా ఉన్నాడు. తొలిసారి జరిగిన ఈ పొట్టి ప్రపంచ కప్ ను ఇండియా సొంతం చేసుకుంది. అప్పటి నుంచి వరుసగా రోహిత్ టీ20 వరల్డ్ కప్ మిస్ కాకుండా ఆడాడు. ఓవరాల్ గా జరిగిన 9 టీ20 వరల్డ్ కప్ హిట్ మ్యాన్ ఆడి ఈ ఫార్మాట్ లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. 2024 టీ20 వరల్డ్ కప్ టైటిల్ గెలిచిన తర్వాత రోహిత్ శర్మ టీ20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు.

2026 టీ20 వరల్డ్ కప్ ఇండియాలోనే జరగనుంది. తొలిసారి రోహిత్ శర్మ లేకుండా ఇండియా టీ20 వరల్డ్ కప్ ఆడుతుంది. ఈ భావన తనకు చాలా కొత్తగా ఉందని హిట్ మ్యాన్ తెలిపాడు.. రోహిత్ శర్మ మాట్లాడుతూ.. " ఈ సారి జరగబోయే టీ20 వరల్డ్ కప్ ను మేము ఇంట్లో కూర్చొని చూడడం చాలా కొత్తగా అనిపిస్తుంది. ఈ టోర్నీ ప్రారంభమైన తర్వాత ప్రతి వరల్డ్ కప్ నేను ఆడాను. తొలిసారి జట్టులో లేకపోవడం చాలా భిన్నంగా అనిపిస్తుంది. జట్టు టీ20 మ్యాచ్ లు ఆడుతున్నప్పుడు నేను జట్టులో మిస్ అవుతున్నాననే ఫీలింగ్ ఉండదు. కానీ వరల్డ్ కప్ లాంటి టోర్నీలో లేకపోతే మిస్ అవుతున్నా అనే ఫీలింగ్ కలుగుతుంది. ఇది నాకు కొత్త అనుభూతి. వరల్డ్ కప్ కోసం అందరిలాగే నేను ఎదురు చూస్తున్నాను". అని జియో హాట్ స్టార్ తో రోహిత్ శర్మ తెలిపాడు. 2026 వరల్డ్ కప్ కు 18 రోజుల సమయం మాత్రమే ఉంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిధ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో తొలిసారి 20 జట్లు ఆడుతుండడంతో భారీ హైప్ నెలకొంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నీ ఇండియాలోనే జరుగుతుండడంతో డిఫెండింగ్ ఛాంపియన్ టీమిండియా టైటిల్ నిలబెట్టుకుంటుందని ఫ్యాన్స్ ఎంతో ఆతృత్తగా ఎదురు చూస్తున్నారు. మరోసారి ఇండియా, పాకిస్థాన్ ఒకే గ్రూప్ లో ఉండడంతో ఫ్యాన్స్ కు ఫుల్ మీల్స్ పక్కా. అంచనాలకు తగ్గట్టుగా ఆడితే భారత జట్టు టైటిల్ నిలబెట్టుకోవచ్చు. భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్, యూఏఈ, ఒమన్, వెస్టిండీస్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఇటలీ, నేపాల్, పాకిస్థాన్ జట్లు టోర్నమెంట్ లో భాగం కానున్నాయి. భారత్‌లో జరిగే మ్యాచ్ లు 5 స్టేడియాల్లో జరుగుతాయి. అహ్మదాబాద్, దిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబయి స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక శ్రీలంక లో 3 వేదికల్లో నిర్వహించనున్నారు. ప్రారంభ, ఫైనల్ మ్యాచ్‌లు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు.

నిధి అగర్వాల్ చిక్ ప్రీ-డ్రేప్డ్ లుక్



# సాయిపల్లవి పై అమీర్ ఖాన్ ప్రత్యేక దృష్టి





డ్యాన్సర్ గా, కొరియోగ్రాఫర్ గా కెరీర్ ప్రారంభించిన సాయిపల్లవి ఇప్పుడు భారతదేశపు ఐకాన్ స్టార్ గా ఎదిగిన తీరు ఆసక్తిని కలిగిస్తోంది. అద్భుత నటిగా, పాన్ ఇండియన్ స్టార్ గా సాయిపల్లవి నిరూపిస్తోంది. టాలీవుడ్ కోలీవుడ్ మాలీవుడ్ సహా హిందీ చిత్రసీమలో ఇప్పుడు సాయిపల్లవి ప్రతిభ గురించిన చర్చ సాగుతోంది. బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అమీర్ ఖాన్ అంతటి వాడే సాయిపల్లవిపై ప్రశంసలు కురిపించారంటే అర్థం చేసుకోవాలి.అంత పెద్ద స్థాయికి ఎదిగిన ప్రతిభావంతురాలు సాయిపల్లవిని చూసి దక్షిణాది గర్వించాల్సిన సమయం వచ్చింది. మొదటి సినిమా -ప్రేమమ్-తోనే నిరూపించిన సాయిపల్లవి నేడు మోస్ట్ వాంటెడ్ స్టార్లలో ఒకరిగా ఎదిగిన తీరు ఆసక్తిని కలిగిస్తుంది. భారతీయ సినీపరిశ్రమల్లోని అగ్ర హీరోల సరసన సాయిపల్లవి నటిస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్ లో బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా చిత్రాల్లో నటించే అవకాశం అందుకుంటోంది. అక్కడ రణబీర్ కపూర్ లాంటి పెద్ద హీరో సరసన రామాయణం లాంటి క్రేజీ పాన్ ఇండియన్ సినిమాలో నటిస్తోంది. ఈ చిత్రానికి నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. మరోవైపు అమీర్ ఖాన్ నిర్మాతగా, అతడి కుమారుడు జునైద్ ఖాన్ హీరోగా రూపొందుతున్న -ఏక్ దిన్- అనే ప్రేమకథా చిత్రంలోను సాయిపల్లవి నటిస్తోంది.ఇది ఒక స్వచ్ఛమైన రొమాంటిక్ ఫిల్మ్. చాలా క్లాసిక్ రొమాన్స్ జానర్. ప్రేక్షకుడిగా నాకు భావోద్వేగాలతో కూడిన ప్రేమకథలంటే పిచ్చి. ఇది అచ్చం అలాంటి మ్యాజికల్ లవ్ స్టోరీ.. అని తెలిపారు. ఈ కథను మొదటిసారి విన్నప్పుడే తాను దానికి ఫిదా అయ్యానని, అందుకే తన సొంత బ్యానర్‌లో నిర్మిస్తున్నానని తెలిపారు. ఈ సినిమాతో హిందీలో అరంగేట్రం చేస్తున్న సాయి పల్లవిని ఆమిర్ ఆకాశానికెత్తారు. మేం సాయి పల్లవిని ఎంపిక చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉన్నాము. తను అద్భుతమైన నటి.. ఈ సినిమాలో తన నటనతో ప్రాణం పోసింది! అని కొనియాడారు. తన కుమారుడు జునైద్ గురించి మాట్లాడుతూ.. జునైద్ కూడా చాలా బాగా నటించాడు. అతను నా కొడుకు కాబట్టి నేను ఎక్కువగా మాట్లాడకూడదు.. కానీ ఇద్దరూ కలిసి తెరపై మ్యాజిక్ చేశారు! అని చెప్పారు. -ఏక్ దిన్- చిత్రం 2016 నాటి పాపులర్ థాయ్ చిత్రం -వన్ డే-కి అధికారిక రీమేక్ అని సమాచారం. ఈ సినిమా 1 మే 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. టీజర్‌లో చూపించినట్లుగా జపాన్ వంటి మంచు ప్రాంతాల్లో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. జునైద్ - సాయి పల్లవిల మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులకు ఒక ఫీల్ గుడ్ అనుభూతిని ఇస్తుందని టీజర్ స్పష్టం చేస్తోంది.

రాయల్ బ్లూ మ్యాక్సీ డ్రెస్‌లో అషు రెడ్డి తాజా ఫోటో



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965